సంపుటి 1, సంచిక 12

# న్యూ ఇండియా సమాచార్

డిసెంబర్ 16-31, 2020
ఉచిత పంపిణీ కోసం



## ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవం

లాక్ డౌన్ అనంతరం స్పష్టమైన దార్శనికత, విశేషమైన విధాన చొరవ, ప్రభుత్వం నిర్దిష్ట లక్ష్యంతో తీసుకున్న చర్యల వల్ల ఆర్థిక వ్యవస్థ ఆశించిన సమయం కన్నా త్వరితంగానే కోలుకుంది.

# భారతదేశ స్వయంసమృద్ధి కోసమే సంస్కరణలు



**రైతుల సాధికారత కోసం ప్రభుత్వం వ్యవసాయ సంస్కరణలు చేసిందని మన్ కీ బాత్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ప్రజలు వీలైనంత ఎక్కువగా దానికి మద్దతు ఇవ్వాలని ఆయన అభ్యర్థించారు.**

**వ్యవసాయ సంస్కరణలు:** సంస్కరణలు రైతులను శృంఖలాల నుంచి విముక్తం చేయడం మాత్రమే కాదు వారికి కొత్త హక్కులు, అవకాశాలు అందించాయి. ఈ కొత్త హక్కులు వారి గాయాలను మాన్పడం కూడా ప్రారంభం అయింది. మహారాష్ట్ర ధూలే జిల్లాకు చెందిన రైతు జితేంద్ర భోయిజి ఇటీవల చేసిన ఈ వ్యవసాయ చట్టాలు ఉపయోగించుకోవడం కూడా జరిగింది. భోయిజి తాను పండించిన రూ. 3.32 లక్షల విలువ గల మొక్కజొన్న విక్రయించి అడ్వాన్స్ కూడా అందుకున్నారు. మిగతా మొత్తం కూడా 15 రోజుల్లో చెల్లించాలని నిర్ణయించారు. కాని ఆ తర్వాత నాలుగు నెలల పాటు ఆ మొత్తం అతనికి చేరని పరిస్థితి నెలకొంది. సెప్టెంబర్ లో ఆమోదించిన వ్యవసాయ చట్టాలు అతన్ని ఆదుకున్నాయి. రైతు నుంచి వ్యవసాయ ఉత్పత్తులు సేకరించిన మూడు రోజుల్లోగా వారికి చెల్లింపులు చేయాలని ఆ చట్టాలు నిర్ణయించాయి. ఒకవేళ ఆ సొమ్ము అందకపోతే రైతు దానిపై ఫిర్యాదు చేయవచ్చు.

**అన్నపూర్ణ దేవి విగ్రహం:** కెనడా నుంచి అత్యంత ప్రాచీనమైన దేవి అన్నపూర్ణ విగ్రహం మన దేశానికి తిరిగి వస్తున్నట్టు తెలుసుకోవడం ప్రతీ ఒక్క భారతీయునికి గర్వకారణం. 1913 సంవత్సరం ప్రాంతంలో ఈ విగ్రహాన్ని వారణాసి నుంచి దొంగిలించి దేశం వెలుపలికి తరలించారు. మాతా అన్నపూర్ణకు కాశీకి ప్రత్యేక బంధం ఉంది.

**వర్చువల్ గ్యాలరీలు:** చాలా మ్యూజియంలు, గ్రంథాలయాలు తమ వద్ద ఉన్నకలెక్షన్ పూర్తిగా డిజిటలైజ్ చేస్తున్నాయి. ఢిల్లీలోని నేషనల్ మ్యూజియం 10 వర్చువల్ గ్యాలరీలు ప్రారంభించే అద్భుతమైన కృషి చేస్తోంది.

**బ్రెజిల్ కు చెందిన వేదాంత ఇన్ స్టిట్యూట్:** విశ్వనాథ్ గా ప్రముఖుడైన జోనాస్ మాసెట్టి బ్రెజిల్ ప్రజలకు వేదాంతం, శ్రీమద్ భగవద్గీత బోధిస్తున్నారు. రియో డీ జెనీరోలోని పెట్రోపోలిస్ కొండపై ఆయన విశ్వవైద్య పేరిట ఒక ఇన్ స్టిట్యూట్ నిర్వహిస్తున్నారు.

**గురునానక్ జయంతి:** నవంబర్ 30 గురునానక్ జీ 551వ జయంతి. ఆయన ఆధ్యాత్మిక యానం సమయంలో లఖ్ పత్ గురుద్వారా సాహిబ్ లో నివశించారు. 2001 భూకంపం సమయంలో ఈ గురుద్వారా ధ్వంసం అయింది. గురునానక్ దేవ్ జీ ఆశీస్సులతో నేను ఆ గురుద్వారాను పునర్నిర్మించి దాని ప్రాచీన వైభవాన్ని, గొప్పదనాన్ని పునరుద్ధరించగలిగాను.

**విద్యార్థులతో మాటా మంతీ:** గత కొద్ది రోజులుగా నేను ఐఐటి గౌహతి; ఐఐటి ఢిల్లీ; దీన్ దయాళ్ పెట్రోలియం విశ్వవిద్యాలయం, గాంధీనగర్; జెఎన్ యు ఢిల్లీ; మైసూర్ విశ్వవిద్యాలయం; లక్నో విశ్వవిద్యాలయం విద్యార్థులతో అనుసంధానం కాగలిగాను. ఈ దేశానికి చెందిన యువత మధ్యలో ఉండడం అత్యంత ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తుంది. విశ్వవిద్యాలయ క్యాంపస్ లు మినీ భారత్ వంటివి.

**అల్మా మాటర్ కు సహాయం:** పాఠశాల, కళాశాలను చదువుకున్న తర్వాత రెండు అంశాలు ఎప్పటికీ ముగియవు. ఒకటి మీరు నేర్చుకున్న విద్య ప్రభావం అయితే రెండోది పాఠశాల లేదా కళాశాలతో మీకు గల అనుబంధం. పాత విద్యార్థుల కలయిక ఎప్పుడు జరిగినా పుస్తకాలు, చదువులు కన్నా క్యాంపస్ లో మిత్రులతో మీరు ఎక్కువగా గడిపిన సమయం గురించిన జ్ఞాపకాలు ప్రస్తావనకు వస్తూ ఉంటాయి. ఈ ఆలోచనల నుంచే సంబంధిత సంస్థకు ఏదైనా సహాయం అందించాలనే ఆకాంక్ష కూడా రగులుతుంది. మీ వ్యక్తిత్వాన్ని మలిచిన ప్రదేశం అభివృద్ధికి సహాయం చేయడం కంటే ఆనందం ఏముంటుంది?

**శ్రీ అరబిందోకు నివాళి:** డిసెంబర్ 5 శ్రీ అరబిందో వర్ధంతి. ఆయన గురించి మనం ఎంత ఎక్కువగా చదివితే ఆయన ఆలోచనల్లోకి అంతగా చొచ్చుకుపోగలం. స్థానికం కోసం నినాదం ప్రచారంలో ముందుకు సాగే సమయంలో శ్రీ అరబిందో స్వదేశీ సిద్ధాంతం మనకి దారి చూపుతుంది. ■

మన్ కీ బాత్ కార్యక్రమం కోసం ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి

న్యూ ఇండియా

# సమాచార్

సంపుటి 1, సంచిక 12 డిసెంబర్ 16–31, 2020


## లోపలి పేజీల్లో


| | | |
|---|---|---|
| 1 | సంపాదకీయం | పేజీ. 02 |
| 2 | మెయిల్ బాక్స్ | పేజీ. 03 |
| 3 | సంక్షిప్త వార్తలు | పేజీ. 04-05 |
| 4 | కరోనాపై పోరాటం | పేజీ. 06-07 |
| 5 | సుపరిపాలన దినోత్సవం | పేజీ. 08-10 |
| 6 | వ్యక్తిత్వం | పేజీ. 11 |
| 7 | ఇంధన భద్రత | పేజీ. 12-14 |
| 8 | మౌలిక వసతులు | పేజీ. 15 |
| 9 | వ్యవసాయం | పేజీ. 16-17 |
| 10 | ప్రకాశోత్సవ్ | పేజీ. 18-19 |
| 11 | కవర్ పేజీ కథనం | పేజీ. 20-29 |
| 12 | ఎన్నికల సంస్కరణలు | పేజీ. 30-31 |
| 13 | సౌకర్యం | పేజీ. 32 |
| 14 | సంఘటన | పేజీ. 33-34 |
| 15 | కేబినెట్ నిర్ణయాలు | పేజీ. 35 |



**సంపాదకుడు**
కె.ఎస్. ధత్వాలియా, పిడిజి, పిఐబి,
న్యూఢిల్లీ

**కన్సల్టింగ్ ఎడిటర్**
వినోద్ కుమార్
సంతోష్ కుమార్

**అసిస్టెంట్ కన్సల్టింగ్ ఎడిటర్**
శరత్ కుమార్ శర్మ

**డిజైనర్**
రవీంద్ర కుమార్ శర్మ

**ముద్రణ, ప్రచురణ**
సత్యేంద్ర ప్రకాష్, డిజి, బిఒసి
తరఫున బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ &
కమ్యూనికేషన్స్

**Printed at**
Infinity Advertising services Pvt.Ltd.
FBD-One Corporate Park, 10th floor,
New Delhi-Faridabad border, NH-1,
Faridabad-121003

**ప్రచురించిన వారు** బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ & కమ్యూనికేషన్, రెండో అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003

NEW INDIA SAMACHAR

ఆర్ఎన్ఐ దరఖాస్తు నంబర్ : DELTEL/2020/78829

response-nis@pib.gov.in

# సంపాదకీయం

సాదర నమస్కారం,

కొవిడ్-19 వ్యాక్సిన్ దేశీయంగా అభివృద్ధి చేసేందుకు శాస్త్రవేత్తల ప్రయత్నాలు తుది దశకు చేరిన తరుణంలో కరోనా వైరస్ పై పోరాటం ఒక నిర్ణయాత్మక దశకు చేరింది. దేశంలో వ్యాక్సిన్ అభివృద్ధి చేస్తున్న మూడు ప్రదేశాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇటీవల సందర్శించడం, మరి కొందరితో వర్చువల్ గా సంభాషించడం దేశ ప్రజల్లోనే కాకుండా ప్రపంచానికి కూడా కొత్త ఆశలు చిగురింపచేశాయి. ఆ వ్యాక్సిన్ ప్రజలకు ఏ విధంగా అందుతుంది అనేది ప్రస్తుత న్యూ ఇండియా సమాచార్ పత్రికలో విస్తృతంగా ప్రస్తుతించడం జరిగింది.

ప్రస్తుత మహమ్మారి సమయంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు ఆర్థిక పునరుజ్జీవానికి ఏ విధంగా దోహదపడ్డాయనేది ఈ సంచికలోని కవర్ పేజీ కథనం. ప్రధాన ఆర్థిక సలహాదారు తాను జరిపిన సంప్రదింపుల్లో ప్రభుత్వ వైఖరి, వ్యూహంపై ఆశావహ వైఖరిని ప్రకటించారు.

"జాన్ భీ ఔర్ జహాన్ భీ" వాస్తవ స్ఫూర్తితో సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన కట్టుబాటు ఆర్థిక వ్యవస్థ మరోసారి వృద్ధిపథంలోకి అడుగు పెట్టడానికి సహాయపడింది. ఆర్థిక వ్యవస్థలోని భిన్న రంగాల్లో సానుకూలతలు కనిపించడంతో పాటు వివిధ రంగాలు వృద్ధిపథంలో అడుగుపెట్టడంలో ఇది ప్రతిబింబించింది. ఈ అంశాలన్నీ కవర్ పేజీ కథనంలో వివరించడం జరిగింది. ప్రభుత్వం అప్రమత్తంగా ఉండడమే కాకుండా దీర్ఘకాలిక దృక్పథంతో ఆశావహంగా కూడా ఉన్నదని వివరిస్తూ ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు ఎన్నో సంక్లిష్టమైన అంశాలను పాఠకులకు తేలిగ్గా అర్థం అయ్యేలా చెప్పారు.

డిసెంబర్ 25వ తేదీన పండిట్ మదన్ మోహన్ మాలవ్య, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయిల జయంతి సందర్భంగా ఈ సంచిక వారికి నివాళి అర్పించింది. వాజ్ పేయి జయంతిని దేశం సుపరిపాలన దినోత్సవంగా నిర్వహించుకుంటోంది. రక్షణ మంత్రి శ్రీ రాజ్ నాథ్ సింగ్ విశ్లేషణతో రాష్ట్రపతి శ్రీ రామ్ నాథ్ కోవింద్ పుస్తకం విడుదల కార్యక్రమాన్ని కూడా ఈ సంచికలో సవివరంగా ప్రచురించాం. దీనితో పాటుగా ఎప్పుడూ ఉండే సాధారణ ఫీచర్లు కూడా ఉన్నాయి.

మీ అమూల్యమైన సలహాలు, సూచనల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాం.

మీ అభిప్రాయాలు మాకు తెలియజేయండి. :

చిరునామా : బ్యూరో ఆఫ్ ఔట్ రీచ్ అండ్ కమ్యూనికేషన్,
రెండవ అంతస్తు, సూచనా భవన్, న్యూఢిల్లీ -110003
e-mail : response-nis@pib.gov.in

మీ అందరి ఆశీస్సులతో

(కె.ఎస్. ధత్వాలియా)

# మెయిల్ బాక్స్




''న్యూ ఇండియా సమాచార్'' పక్ష పత్రిక ప్రచురిస్తున్నందుకు నా అభినందనలు తెలియచేయాలనుకుంటున్నాను.

అదృష్టం కొద్దీ పత్రిక డిసెంబర్ సంచిక నేను అందుకున్నాను. అందులో అందిస్తున్న ఎంతో విలువైన, సమాచారంతో కూడిన కథనాలు నాకు ఎంతో నచ్చుతాయి. తదుపరి సంచికలు కూడా నాకు క్రమం తప్పకుండా నా మెయిల్ ఐడికి పంపండి. చందా ఏమైనా కట్టాల్సి ఉంటే తెలియచేయండి.

ఈ పత్రిక ముద్రణ ప్రతి అందుబాటులో ఉందా అనేది నేను తెలుసుకోవాలనుకుంటున్నాను. మా అమ్మ కోసం పత్రిక మలయాళం ప్రతికి చందాదారుగా చేరాలనుకుంటున్నాను.

santosh@fibre2fashion.com

ఇంత చక్కని సమాచారంతో పత్రిక తీసుకువస్తున్నందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. డిజిటల్ అంశాలపై సరైన అవగాహన లేని నా కుటుంబంలోని పెద్ద వారి కోసం న్యూ ఇండియా సమాచార్ పత్రికకు సబ్ స్క్రైబ్ చేయాలనుకుంటున్నాను. సబ్ స్రయిబ్ చేసుకునే విధానం తెలియచేయండి.

bablupavitra@gmail.com

పత్రిక స్పెషల్ సంచిక పంపినందుకు ధన్యవాదాలు. దీని ప్రాతినిధ్యం అద్భుతంగా ఉంది. విజ్ఞానాన్ని పెంపొందించే వార్తలు విస్తృతంగా ప్రచురిస్తున్నారు. క్రమం తప్పకుండా నాకు పంపుతూ ఉండండి.

iamchilwal@gmail.com

చక్కని సమాచారంతో కూడిన పత్రిక ప్రచురిస్తున్నందుకు నా అభినందనలు అందుకోండి.

ashishkalyane1986@gmail.com

చక్కని సమాచారంతో కూడిన పుస్తకం తీసుకువస్తున్నందుకు న్యూ ఇండియా సమాచార్ బృందం అందరికీ శుభాకాంక్షలు. ఆసక్తి గల పాఠకులకు పత్రిక హార్డ్ కాపీలను (ముద్రణ ప్రతి) పంపాలని నేను కోరుతున్నాను.

mayadharmishraa@gmail.com

గత కొద్ది వారాలుగా నేను క్రమం తప్పకుండా న్యూ ఇండియా సమాచార్ డిజిటల్ ప్రతిని చదువుతున్నానని తెలియచేయడానికి సంతోషిస్తున్నాను. అది వాస్తవంగా ఎంతో ఉపయోగకరమైన, మంచి సమాచారం అందించే పత్రిక. కనీసం రెండు భాషల్లో -ఇంగ్లీష్, హిందీ - ఈ పత్రిక హార్డ్ కాపీలు ముద్రించాలన్నది నా అభిప్రాయం. మెయిల్ బాక్స్ లోని సందేశాలను బట్టి ఈ పత్రిక హార్డ్ కాపీ ఇప్పటికే వస్తున్నట్టు అర్థం అవుతోంది. హార్డ్ కాపీ ఉన్నట్టయితే నేను, నా కుటుంబ సభ్యుల ఉన్నత చదువుల కోసం, రికార్డుల కోసం దాన్ని తీసుకోవాలని భావిస్తున్నాను. అవసరమైన చందా చెల్లించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను.

ritabrata446@gmail.com

# ఉమంగ్ విస్తరణ

ఉమంగ్ (నవశకం పాలనకు ఉమ్మడి మొబైల్ అప్లికేషన్) యాప్ ఇప్పుడు భారతీయ విద్యార్థులు, పర్యాటకులు, ప్రవాస భారతీయులకు అందుబాటులో ఉంది. దాన్ని ఇప్పుడు అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, యుఎఇ, నెదర్లాండ్స్, సింగపూర్, న్యూజిలాండ్ దేశాల్లో కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 163 ఫీచర్లతో 2017 నవంబర్ లో ప్రారంభించిన ఈ యాప్ వివిధ ప్రభుత్వ సర్వీసులు, బిల్లు చెల్లింపు సదుపాయాలు ఒకే వేదికపై అందిస్తోంది ఇపిఎఫ్, పాన్, డిజిలాకర్, గ్యాస్ బుకింగ్ సహా 860కి పైగా ప్రభుత్వ సేవలు, 1180 వరకు బిల్లు చెల్లింపు, చలాన్ చెల్లింపు సదుపాయాలు ఇది అందుబాటులో ఉంచింది. 88 శాఖలకు చెందిన 373 సేవలు, 101 శాఖలకు చెందిన 487 సేవలు వాటిలో ఉన్నాయి. ఇప్పటివరకు భారతదేశంలో 3.75 కోట్ల మంది ప్రజలు ఈ యాప్ డౌన్ లోడ్ చేసుకున్నారు. ఈ యాప్ ను ఇతర దేశాల్లో కూడా అందించే ప్రయత్నం జరుగుతోంది. వారి సంఖ్య కూడా పెరుగుతోంది.



## తమిళనాడులోని దేవాలయం నుంచి దొంగిలించిన పురాతన విగ్రహాలు లండన్ లో స్వాధీనం

గతంలో చౌర్యానికి గురైన ఎంతో విలువైన పురాతన విగ్రహాలను స్వాధీనం చేసుకుని వెనక్కి తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు మంచి ఫలితాలనిస్తున్నాయి. లండన్ నుంచి తీసుకువచ్చిన 13వ శతాబ్దికి చెందిన శ్రీరాముడు, లక్ష్మణుడు, సీతామాత కంచు విగ్రహాలను న్యూఢిల్లీలో 2020 నవంబర్ 18వ తేదీన తమిళనాడు ప్రభుత్వ విగ్రహ శాఖకు అందించడం జరిగింది. 1978లో రాజగోపాల విష్ణు దేవాలయం నుంచి దొంగిలించిన ఆ విగ్రహాలను 2020 సెప్టెంబర్ 15వ తేదీన యుకెలోని భారత హై కమిషన్ అధికారులకు లండన్ మెట్రోపాలిటన్ పోలీసులు అందచేశారు. తమిళనాడులోని నాగపట్టణం జిల్లాకు చెందిన ఆనందమంగళంలో విజయనగర రాజుల కాలంలో ఈ దేవాలయ నిర్మాణం జరిగింది.

## ఎస్.సి విద్యార్థులకు స్కాలర్ షిప్ పెంపు

షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థులకు అందించే నేషనల్ ఓవర్ సీస్ స్కాలర్ షిప్ పథకం కింద అందించే స్కాలర్ షిప్ మొత్తాన్ని ప్రభుత్వం ఏడాదికి రూ. 2 లక్షల మేరకు పెంచింది. ఇప్పుడు ఆ మొత్తం రూ. 6 లక్షల నుంచి రూ. 8 లక్షలు అయింది. ఈ స్కాలర్ షిప్ మొత్తాన్ని పెంచడం ద్వారా సమాజంలోని బలహీన వర్గాలు, నిరాదరణకు గురవుతున్న ప్రజల అభ్యున్నతి పట్ల కట్టుబాటును ప్రభుత్వం ప్రకటించింది. ప్రపంచంలోని ఉన్నత శ్రేణి విద్యా సంస్థల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఇస్తున్న ఈ స్కాలర్ షిప్ పెంపు 2020-21 సెలక్షన్ సంవత్సరం నుంచి వర్తిస్తుంది. కనీస అర్హత మార్కులు కూడా 55 శాతం నుంచి 60 శాతానికి పెంచారు.

## దేశవ్యాప్తంగా 50 వేలు దాటిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్లు

50 కోట్ల మంది పేద ప్రజలకు ఉచిత చికిత్స అందించడం లక్ష్యంగా ప్రారంభించిన ప్రధానమంత్రి జన ఆరోగ్య-ఆయుష్మాన్ భారత్ యోజన మరో మైలురాయిని సాధించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పని చేస్తున్న ఆయుష్మాన్ భారత్ - హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ల (ఎబి-హెచ్.డబ్ల్యు.సి) సంఖ్య ఇప్పుడు 50 వేలు దాటింది. 2022 డిసెంబర్ నాటికి దేశంలో 1.5 లక్షల ఎబి-డబ్ల్యు.హెచ్.సిలు ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎబి-డబ్ల్యు.హెచ్.సిలు 678 జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. వాటిలో 27,890 ఉప ఆరోగ్య కేంద్రాలు, 18,536 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 3599 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి.

## ఆపరేషన్ గ్రీన్స్ కింద రవాణాపై సబ్సిడీ పథకం టాప్ టు టోటల్




కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఒఎఫ్.పి.ఐ) రైతుల అభివృద్ధి కోసం వివిధ పథకాలు తీసుకువచ్చింది. ఆపరేషన్స్ గ్రీన్ పథకం కింద అమలుపరుస్తున్న టాప్ టు టోటల్ పథకం వాటిలో ఒకటి. ఈ పథకం కింద ప్రకటించిన కొన్ని రకాల పళ్లు, కూరగాయల రవాణా, నిల్వపై రైతులకు 50 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. కిసాన్ రైల్ పథకం కింద కూడా ఈ సబ్సిడీ అందుబాటులో ఉంటుంది. ఇప్పుడు ఆ సబ్సిడీని ఈశాన్య హిమాలయ రాష్ట్రాల నుంచి విమానాల ద్వారా రవాణా చేసే పళ్లు, కూరగాయలకు కూడా వర్తింపచేస్తున్నారు.

## ప్రధానమంత్రి స్వానిధి కింద వీధి వ్యాపారులకు సహాయం అందిస్తున్న బ్యాంకులు



వీధి వ్యాపారుల కోసం ప్రారంభించిన ప్రధానమంత్రి స్వానిధి మంచి ఫలితాలు, ప్రయోజనాలను అందిస్తోంది. ఇప్పటివరకు ఈ పథకం కింద 7,88,438 రుణాలు అందించారు. ఇవి వీధివ్యాపారులకు వరంగా ఉన్నాయి. రుణాల కోసం అభ్యర్థనలతో 27,33,497 దరఖాస్తులు అందగా 14,34,497 దరఖాస్తులను ఆమోదించారు. కొవిడ్-19 లాక్ డౌన్ సమయంలో స్వస్థలాలకు వలస పోయి తిరిగి వచ్చిన వీధి వ్యాపారులు ఈ రుణం పొందేందుకు అర్హులు.

## ''భారత వాతావరణ మార్పు ల విజ్ఞాన పోర్టల్'' ప్రారంభం

పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని పటిష్ఠం చేయడం కోసం కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ "భారత వాతావరణ మార్పుల విజ్ఞాన పోర్టల్" ను ఆవిష్కరించింది. వివిధ మంత్రిత్వ శాఖలు చేపట్టిన వివిధ కార్యక్రమాలకు సంబంధించిన తాజా సమాచారం ఈ పోర్టల్ అందిస్తుంది. ఈ పోర్టల్ లోని ప్రధాన విభాగాల్లో భారత వాతావరణ ప్రొఫైల్, జాతీయ విధాన ఫ్రేమ్ వర్క్, ఇండియా ఎన్.డి.సి లక్ష్యాలు, కార్యాచరణల అమలు, నివారణ చర్యలు, ద్వైపాక్షిక-బహుముఖీన సహకారం, అంతర్జాతీయ వాతావరణ సంప్రదింపులు, నివేదికలు, ప్రచురణలు ఉన్నాయి. 2020కి ముందస్తు వాతావరణ కార్యాచరణ లక్ష్యాలను భారతదేశం ఇప్పటికే ఆచరణీయంగా సాధించిందని కేంద్ర పర్యావరణం, అడవులు, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ ప్రకాశ్ జవదేకర్ ఈ పోర్టల్ ప్రారంభ సమయంలో చెప్పారు. https://www.cckpindia .nic.in/ లింక్ ద్వారా ఈ పోర్టల్ కు వెళ్లవచ్చు.

## రూ. 1.41 లక్షల కోట్ల 'ప్రగతి' ప్రాజెక్టు

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నెలవారీ ఇ-గవర్నెన్స్ కార్యక్రమం ''ప్రగతి''ని ప్రారంభించారు. కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వాలన్నింటినీ ఒకే ఛత్రం కిందకు తీసుకురావడం దీని లక్ష్యం. 25 నవంబర్ 2020 రోజున జరిగిన ప్రగతి 33వ సమావేశంలో 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలుపరుస్తున్న రూ. 1.41 లక్షల కోట్ల విలువ గల ప్రాజెక్టులను సమీక్షించారు. రైల్వే మంత్రిత్వ శాఖ, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (ఎమ్.ఒ.ఆర్.టి.హెచ్), విద్యుత్ మంత్రిత్వ శాఖలకు చెందిన ప్రాజెక్టులు సమీక్షకు స్వీకరించిన వాటిలో ఉన్నాయి. ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తర్ ప్రదేశ్, జమ్ము-కశ్మీర్, గుజరాత్, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్తాన్, దాద్రా నగర్ హవేలిలలో ఈ ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయి. నిర్దేశిత గడువు కన్నా ముందుగానే ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ప్రయత్నించాలని ఈ సమావేశంలో పాల్గొన్న సంబంధిత మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులను ప్రధాన మంత్రి కోరారు. కొవిడ్-19 కి, పిఎమ్ ఆవాస్ యోజనకి సంబంధించిన ఫిర్యాదులను కూడా ఈ సమావేశంలో పరిశీలించారు. ■





# కొవిడ్-19పై పోరాటంలో నిర్ణయాత్మక దశకు చేరిన భారత్

**కరోనా వైరస్ ఇన్ఫెక్షన్లు ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. 2020 సంవత్సరం ఈ మహమ్మారితో ప్రారంభమై ప్రపంచంలోని పలు దేశాలకు, ప్రాంతాలకు విస్తరించింది. దీని ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరి జీవితాలు స్తంభించిపోయాయి. సంవత్సరాంతంలో ఈ కరోనా వైరస్ ను అదుపు చేయడానికి దేశీయ వ్యాక్సిన్ అందుబాటులోకి రానున్నదన్న ఆశలు చిగురించాయి. దేశంలోని విభిన్న ప్రాంతాల్లో కరోనా వ్యాక్సిన్ కోసం జరుగుతున్న కృషిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రత్యక్షంగా సమీక్షించారు. నవంబర్ నెలలో ఆయన అహ్మదాబాద్, హైదరాబాద్, పూణే నగరాల్లో వ్యాక్సిన్ కోసం కృషి చేస్తున్న ఫార్మా కంపెనీలను సందర్శించారు.**

ప్రపంచంలో అందుబాటులో ఉండే వ్యాక్సిన్లలో 60 శాతం భారత్ ఉత్పత్తి చేస్తోంది. ఈ కారణంగానే కరోనా వైరస్ పై పోరాటంలో ప్రపంచానికి భారతదేశం ఒక ఆశాకిరణం. కరోనా వైరస్ అదుపులోకి తేవడానికి ప్రపంచవ్యాప్తంగా 212 వ్యాక్సిన్లపై అధ్యయనాలు జరుగుతున్నాయి. ఆ 212 వ్యాక్సిన్లలోనూ 48 క్లినికల్ పరీక్షల దశకు చేరాయని, 164 క్లినికల్ పరీక్షల ముందు దశలో ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) ప్రకటించింది.

క్లినికల్ పరీక్షల దశలో ఉన్న వ్యాక్సిన్లలో 11 మూడో దశ క్లినికల్ ట్రయల్స్ లో ఉన్నాయి. మూడు - రెండో దశ క్లినికల్ ట్రయల్స్ లో ఉన్నాయి. కనీసం 13 వ్యాక్సిన్లు తొలి దశలో మధ్యస్థంగానూ, 21 వ్యాక్సిన్లు తొలి దశ క్లినికల్ ట్రయల్స్ లోను ఉన్నాయి. ఆరు వ్యాక్సిన్లకు అత్యవసర వినియోగ అనుమతులు కూడా మంజూరయ్యాయి.

భారతదేశంలో అహ్మదాబాద్ లోని జైడస్ బయోటెక్ పార్క్, హైదరాబాద్ లోని భారత్ బయోటెక్, పూణె లోని సీరమ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియాల్లో కొవిడ్-19 వ్యాక్సిన్లు అభివృద్ధి అవుతున్నాయి. ఆత్మనిర్భర్ భారత్ 3.0 ప్యాకేజి కింద ప్రభుత్వం కొవిడ్-19 వ్యాక్సిన్ల పరిశోధన, అభివృద్ధి, అనుబంధ కార్యకలాపాల కోసం రూ. 900 కోట్లు కేటాయించింది. 2020 నవంబర్ 28వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అహ్మదాబాద్ లోని జైడస్ బయోటెక్ పార్క్, హైదరాబాద్ లోని భారత్ బయోటెక్, పూణె లోని సీరమ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎస్ఐఐ) యూనిట్లను సందర్శించారు. వ్యాక్సిన్లు, వ్యాక్సిన్ల ఉత్పత్తిపై ప్రధాన మంత్రికి గల పరిజ్ఞానం తనకు ఆశ్చర్యం కలిగించిందని ఎస్ఐఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అదర్ పూనావాలా ప్రధానమంత్రి సందర్శన అనంతరం అన్నారు.

# వ్యాక్సిన్ పంపిణీపై ఎనిమిది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం




- కొవిడ్-19 స్పందన, నిర్వహణ వ్యవస్థ సంసిద్ధతను సమీక్షించాల్సిందిగా ఎనిమిది రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించారు. కొవిడ్-19పై పోరాటంలో ప్రతీ ఒక్క ప్రాణాన్ని కాపాడడం, ప్రతీ ఒక్కరికీ వ్యాక్సిన్ చేరేలా చూడడం ముందున్న ప్రాధాన్యతలని వారు భరోసా ఇచ్చారు.
- వీడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో జరిగిన ఈ సమావేశంలో హర్యానా, ఢిల్లీ, చత్తీస్ గఢ్, కేరళ, మహారాష్ట్ర, రాజస్తాన్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.
- కరోనాపై ప్రధాన మంత్రి రాష్ట్రాల ముఖ్యమంత్రులతో నిర్వహించిన 11వ సమావేశం ఇది.
- రాష్ట్రాలతో సంప్రదించి వ్యాక్సినేషన్ ప్రాధాన్యతలు నిర్ణయిస్తామని ప్రధాన మంత్రి చెప్పారు.
- అదనపు శీతలీకరణ కేంద్రాల అవసరంపై కూడా ప్రధాన మంత్రి చర్చించారు.
- మంచి ఫలితాలు సాధించేందుకు వీలుగా రాష్ట్రాల స్థాయి సారధ్య సంఘాలను, జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ లను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ ఉండాలని ముఖ్యమంత్రులను ప్రధాన మంత్రి కోరారు.
- ఇప్పటివరకు దేశంలో 28 వేల శీతలీకరణ వసతులు అందుబాటులో ఉన్నాయి. వాటి సంఖ్య పెంచేందుకు కూడా కృషి జరుగుతోంది.
- ప్రతీ ఒక్క వ్యాక్సిన్ ను ట్రాక్ చేయడానికి డిజిటల్ వ్యవస్థ రూపొందించి పరీక్షించేందుకు కృషి జరుగుతోంది. ప్రతీ ఒక్క వ్యాక్సిన్ ఫ్యాక్టరీ నుంచి బయలుదేరి ప్రజలకు చేరే వరకు ప్రతీ ఒక్క అడుగును ఈ వ్యవస్థ ట్రాక్ చేస్తుంది.
- ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, కరోనాపై పోరాటంలో ముందు వరుసలో కృషి చేస్తున్న వారు, ఇన్ఫెక్షన్ రిస్క్ అధికంగా ఉన్న పనివారికి వ్యాక్సిన్ అందించడంలో ప్రాధాన్యం ఇవ్వనున్నారు.
- వ్యాక్సిన్ కోసం సిరంజిల సేకరణ కూడా తుది దశలో ఉంది.

**(ప్రధానమంత్రి పూర్తి ప్రసంగం కోసం ఈ క్యుఆర్ కోడ్ స్కాన్ చేయండి)**

# తుది దశలో వ్యాక్సిన్ పరీక్షలు




## కొవిడ్ షీల్డ్

**90% సమర్థత ఉన్నట్టు తొలి పరీక్షల్లో వెల్లడి**

- ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయం, ఆస్ట్రాజెనెకా భాగస్వామ్యంతో సీరమ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇండియా రూపొందించిన వ్యాక్సిన్ (కొవిడ్ షీల్డ్). భారత్ లో రెండు వారాల్లో అత్యవసర వినియోగానికి దరఖాస్తు చేయనున్నట్టు సీరమ్ ఇన్ స్టిట్యూట్ ప్రకటించింది.




## కోవాక్సిన్

*25 ప్రదేశాల్లో కోవాక్సిన్ మూడో దశ క్లినికల్ ట్రయల్స్ ప్రారంభం*

- నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, భారత వైద్య పరిశోధన మండలి భాగస్వామ్యంలో భారత్ బయోటెక్ అభివృద్ధి చేసిన వ్యాక్సిన్. 2021 తొలి త్రైమాసికంలో దీన్ని విడుదల చేయడం లక్ష్యం.

**ఎలాంటి నిర్లక్ష్యం లేదు**

| 94.28 % | 1.45 % | 4,09,689 | 9,608,211 |
| --- | --- | --- | --- |
| రికవరీ రేటు | మరణాల రేటు | యాక్టివ్ కేసులు | మొత్తం రోగులు |

ఇప్పటివరకు కోలుకున్న వారు - 90,58,822

(2020 డిసెంబర్ 5 సమాచారం ప్రకారం)

**లేబరేటరీలు**

ప్రభుత్వం - 1187

ప్రైవేటు - 1012

## తొలి దశలో 31 కోట్ల మందికి వ్యాక్సినేషన్

- తొలి దశలో ఈ వ్యాక్సినేషన్ ఎవరికి ఇవ్వాలనే విషయంలో డాక్టర్ వి.కె.పాల్ సారథ్యంలోని నేషనల్ వ్యాక్సినేషన్ కమిటీ బ్లూప్రింట్ సిద్ధం చేసినట్టు ప్రిన్సిపల్ సైంటిఫిక్ సలహాదారు కె.విజయరాఘవన్ చెప్పారు.
- వచ్చే మార్చి-మే నెలల మధ్య కాలంలో వ్యాక్సినేషన్ అందించేందుకు 31 కోట్ల మందిని గుర్తించినట్టు సైన్స్ మంత్రిత్వ శాఖ, భారత పరిశ్రమల సమాఖ్య సమావేశంలో ప్రకటించారు.
- మొదట కోటి మంది ఆరోగ్య సిబ్బంది; రాష్ట్రాలు, కేంద్రప్రభుత్వ పోలీసు సిబ్బంది, సాయుధ జవానులు, హోమ్ గార్డులు, 50 సంవత్సరాలకు పైబడిన వయస్కులు, 50 సంవత్సరాల లోపు వయసులోని అధిక రిస్క్ గల వారు 26 కోట్ల మందికి వ్యాక్సినేషన్ అందిస్తామని విజయరాఘవన్ చెప్పారు.

**జైడస్ క్యాడిలా హెల్త్ కేర్**

అహ్మదాబాద్ కు చెందిన జైడస్ క్యాడిలా హెల్త్ కేర్ అభివృద్ధి చేస్తున్న వ్యాక్సిన్ కూడా రెండో దశ క్లినికల్ ట్రయల్స్ లో ఉంది. త్వరలోనే ఈ వ్యాక్సిన్ ఫలితాలను జైడస్ క్యాడిలా ప్రకటించనుంది. 2021 ఏప్రిల్ నాటికి ఇది అందుబాటులోకి వస్తుందని అంచనా. ■

**ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా విధానాలు ఆచరించడం; పారదర్శకమైన, బాధ్యతాయుత పరిపాలనకు కృషి చేయడం ద్వారా అందరి మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నవ్యక్తిగా మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి కలకాలం గుర్తుండిపోతారు. ఆ మహోన్నతుని గౌరవించుకోవడం, ఆయన వారసత్వాన్ని ముందుకు నడిపించడం కోసం డిసెంబర్ 25వ తేదీన ఆయన జయంతిని ప్రతీ ఏటా సుపరిపాలన దినోత్సవంగా పాటిస్తున్నాం.**



# సుపరిపాలనకు నిలువెత్తు నిదర్శనం

రాజనీతిజ్ఞుడు, కవి, ప్రజల నాయకుడుగా లబ్ధ ప్రతిష్ఠుడు, భేదభావాలకు అతీతంగా అందరికీ సమాన ప్రేమపాత్రుడు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి. 2018లో ఆయన మరణం దేశంలో ఒక పెద్ద శూన్యాన్ని సృష్టించింది. ప్రస్తుత ప్రభుత్వం వాజ్ పేయి వారసత్వాన్ని ఆధారం చేసుకుని పని చేస్తున్నదని, స్వరాజ్ టు సురాజ్ (స్వయంపాలన నుంచి సుపరిపాలన) అనే ఆయన కల సాకారం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నదని ఆ మహోన్నతుని 96వ జయంతి సందర్భంగా ప్రతీ ఒక్కరూ విశ్వసించవచ్చు. మూడు సార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన "సంకీర్ణ ధర్మాన్ని" ఆచరిస్తూనే తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని విజయవంతంగా పూర్తి కాలం నడిపిన వ్యక్తిగా ఖ్యాతిగడించారు. ప్రధానమంత్రిగా ఆయన పని చేసిన కాలంలో ప్రభుత్వం విశిష్టమైన పలు మైలురాళ్లు నెలకొల్పింది. రెండోసారి ప్రధానమంత్రిగా ఉన్న కాలంలోనే వాజ్ పేయి పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించి పలు అంతర్జాతీయ ఆంక్షలను దృఢంగా ఎదుర్కొని నిలబడ్డారు. దేశీయంగా గాని విదేశాల నుంచి గాని వచ్చే ఎలాంటి ఒత్తిళ్ళకు ఆయన ఎన్నడూ తలొగ్గలేదు. ఒడిశా ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేసిన సంఘటనల వంటివి కూడా దీటుగా ఎదుర్కొన్నారు. ఒకే ఒక్క ఓటు తేడాతో ప్రభుత్వం కుప్పకూలినా ఆయన ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. పాకిస్తాన్ తో శాంతి చర్చలు, లాహోర్ ప్రకటనపై సంతకాలు వంటి ఎన్నో శాంతి ప్రయత్నాలకు ఆయన పాలన ఆలవాలం.

సుపరిపాలన చొరవతో వాజ్ పేయి దేశాన్ని మరో మెట్టు పైకి తీసుకెళ్లారు. వాజ్ పేయి పాలనా కాలంలో ప్రారంభమైన స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్రస్తుత ప్రభుత్వ హయాంలో మరింత అద్భుతమైన రూపం సంతరించుకుంటోంది. ముందు చూపు గల ఆయన వైఖరి కనెక్టివిటీ బలం ఏమిటో నిరూపించి చూపించింది. మొబైల్ కనెక్టివిటీ, గ్రామాలన్నింటికీ రోడ్లు వంటి ఎన్నో ప్రాజెక్టులు ఆ నిలువెత్తు రాజనీతిజ్ఞుని దృష్టికోణం విస్తృతి ఎంతటిదో ప్రపంచానికి చెబుతున్నాయి. దేశంలో మొబైల్ ఫోన్ల విప్లవానికి కూడా ఆయనే మూలం. ఆయన పాలనా కాలంలోనే ఉచిత ఇన్ కమింగ్ కాల్స్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది.

వాజ్ పేయి పాలనా కాలంలో ప్రకటించిన కొత్త టెలికాం విధానం ప్రైవేటు కంపెనీల విస్తరణకు పెద్ద అవకాశం ఇచ్చింది. ఆయన పాలనా కాలంలోనే 1999 మే-జూలై నెలల మధ్య కాలంలో వాస్తవాధీన రేఖ వెంబడి (ఎల్ఒసి) కార్గిల్ ప్రాంతంలో జరిగిన సాయుధ పోరాటంలో పాకిస్తాన్ పై భారత్ విజయం సాధించింది.

పరిపాలనా సౌలభ్యం కోసం శ్రీ వాజ్ పేయి ప్రభుత్వం మూడు కొత్త రాష్ట్రాలు - ఝార్ఖండ్, ఉత్తరాఖండ్, చత్తీస్ గఢ్ - ఏర్పాటు చేసింది. నదుల అనుసంధానం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి కలల ప్రాజెక్టు.

ప్రతి ఒక్కరి ఫిర్యాదులు వినడం; అవకాశాలు, ప్రయోజనాలు అందరికీ సమానంగా అందేలా చూడడం; ప్రతి ఒక్క భారతీయుని భద్రత; ప్రతి ఒక్క పౌరునికి ప్రభుత్వం చేరువ కావడం ఇవన్నీ సత్పరిపాలనలో భాగం. ప్రజాసంక్షేమమే ప్రధానంగా తీసుకున్న మంచి నిర్ణయాలతో ఆయన సత్పరిపాలనకు నిలువెత్తు నిదర్శనంగా గుర్తింపు పొందారు. అభివృద్ధి ఆధారిత, పారదర్శక, బాధ్యతాయుతమైన పరిపాలన ఆయన ప్రధాన లక్ష్యం. ప్రజలకు తేలిగ్గా, సత్వర పరిపాలనా ఫలాలు అందేలా చూడడం కోసం ఆయన ప్రభుత్వం కృషి చేసింది. తన పరిపాలనా కాలంలో ఇవన్నీ సాధించేందుకు ఆయన ఎంతో శ్రమించారు.

ఆ మహోన్నతుని గౌరవించుకోవడం, ఆయన వారసత్వాన్ని ముందుకు నడిపించడం కోసం ప్రతీ ఏడాది ఆయన జయంతిని సుపరిపాలన దినంగా పాటిస్తున్నారు. 2014 సంవత్సరంలో పాలనా పగ్గాలు చేపట్టగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిసెంబర్ 25వ తేదీని సుపరిపాలన దినోత్సవంగా ప్రకటించారు.

'పౌరులే ప్రథమం' అనే మంత్రం, నియమం, మార్గదర్శక సూత్రం పాటిస్తూ ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువగా చేసేందుకు, తద్వారా పరిపాలనలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు భారత్ కృషి చేస్తోంది. ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే బాధ్యతాయుతమైన పాలనా యంత్రాంగం ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వం భావిస్తోంది.

2014 నుంచి ప్రజా ఫిర్యాదులు అందుకునేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. సమూల ప్రక్షాళనకు కూడా కృషి చేసింది. ప్రభుత్వ శాఖలు, మంత్రిత్వ శాఖలన్నీ తమ తమ పనితీరును సమీక్షించుకుని అంతర్గత విధానాలు ఎంతో మెరుగు పరుచుకున్నాయి. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య గల దూరం తొలగిపోయింది. పారదర్శకంగా ఉండేలా, వ్యవస్థ పనితీరును వేగవంతం చేయడం, విధానాలు సరళతరం చేయడమే సత్పరిపాలనలో కీలకమైన అడుగు అని ప్రధానమంత్రి 2014లో తొలి "సుపరిపాలన దినోత్సవ" వేడుకల్లో ప్రకటించారు.

అఫిడవిట్లు, అటెస్టేషన్ల స్థానంలో అమలులోకి తెచ్చిన సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నమ్మకంతో కూడిన బంధానికి మరో నిదర్శనం. ఇక ఏ మాత్రం అవసరం లేని కాలం చెల్లిపోయిన సంక్లిష్టమైన

## ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలన చర్యలు

- ప్రగతి : సగటు పౌరుని ఫిర్యాదుల పరిష్కారానికి సానుకూల చర్యలు, సకాలంలో అమలు, సమాంతర పర్యవేక్షణ; ప్రభుత్వం చేపట్టిన, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతగా ప్రకటించిన కీలక కార్యక్రమాలు, పథకాలపై సమీక్ష ఇందులో భాగం.
- జీవన్ ప్రమాణ్: ఎలక్ట్రానిక్ విధానంలో వయోవృద్ధులైన పెన్షనర్లు వార్షిక లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించే అవకాశం.
- డిజి లాకర్: పేపర్ రహిత పాలన
- ఉమంగ్: దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం నుంచి స్థానిక పాలనా యంత్రాంగం వరకు విభిన్న స్థాయిల్లో అందించే ఇ-గవర్నెన్స్ సేవలను ఒకే వేదికపై అందించే వసతి
- అనుభవ్: పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ప్రశంసనీయమైన పనులను ప్రదర్శించే వేదిక
- ఆన్ లైన్ ఆర్.టి.ఐ పోర్టల్
- సంతృప్తికరమైన పనితీరు ప్రదర్శించని అధికారులపై అసహనం, మంచి పని తీరు ప్రదర్శించే వారికి ప్రోత్సాహం ఇచ్చే విధానం ఎలక్ట్రానిక్ మానవ వనరుల నిర్వహణ వ్యవస్థ (ఇ-హెచ్ఆర్ఎంఎస్) : సరైన వ్యక్తిని సరైన పదవిలో నియమించేందుకు ప్రభుత్వానికి సహాయపడే తక్కువ ఖర్చుతో కూడిన వ్యవస్థ. ఉద్యోగులు అన్ని వివరాలు చూసుకుని తమ క్లయిమ్ లన్నింటితో ఒకే వేదిక ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఇది వీలు కల్పిస్తుంది.
- ప్రభుత్వోద్యోగులకు ఆధార్ అనుసంధానిత బయో మెట్రిక్ అటెండెన్స్ విధానం
- జాతీయ డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమం
- ఇ-పోస్ట్: కస్టమర్లు ముద్రణలో లేదా చేతిరాతతో అందించిన సందేశాలను స్కాన్ చేసి ఇ-మెయిల్ ద్వారా పంపించే సర్వీసు. గమ్య స్థలాల్లోని తపాలా కార్యాలయాల్లోని సిబ్బంది ఈ సందేశాలను ప్రింట్ చేసి కవర్ లో భద్రపరిచి పోస్ట్ మన్ ల సహాయంతో ఎవరికి చేరాలో వారికి చేరుస్తారు.
- ఇ-సంపర్క్: 90 లక్షల మంది రిజిస్టర్డ్ వినియోగదారులున్న ఆన్ లైన్ మెసేజింగ్ వేదిక




## సుపరిపాలనకు ఇ-గవర్నెన్స్

సుపరిపాలన ప్రాథమిక చర్య అయితే ఇ-గవర్నెన్స్ దాన్ని ఆచరణలోకి తెచ్చే చర్య. ప్రభుత్వ విధానాలు, ఫలితాలు మెరుగుపడేందుకు అవసరమైన డిజైన్ రూపకల్పనతో పాటు పనిముట్లను సుపరిపాలన నిర్దేశిస్తుంది. ఇ-గవర్నెన్స్ సమర్థవంతంగా అమలుపరచడం వల్ల ఐటి (IT) సగటు మనిషికి చేరుతుంది. ప్రజలు, పరిపాలనలోని భాగస్వాముల మారుతున్న అవసరాలకు అనుగుణంగా సేవలను అనుసంధానం చేయడానికి ప్రభుత్వానికి ఒక వారధిగా నిలుస్తుంది.

### సుపరిపాలన దినోత్సవ వేడుకల లక్ష్యాలు

దాపరికానికి తావు లేని బాధ్యతాయుతమైన పాలన అందించడం కోసం ప్రభుత్వ విధానాలను పునర్నిర్మించడం దీని లక్ష్యం.

- పారదర్శకం, బాధ్యతాయుతమైన పాలన అందించడానికి ప్రభుత్వ కట్టుబాటుపై ప్రజలకు అవగాహన కల్పించడం.
- సామాన్య పౌరుల సంక్షేమం మెరుగుపరచడం.
- ప్రజలకు బాధ్యతాయుతమైన, సమర్థవంతమైన పరిపాలన అందించే విధంగా ప్రభుత్వ పనితీరును ప్రామాణికం చేయడం.
- సుపరిపాలనకు పరిపూర్ణంగా దోహదపడే విధంగా మంచి, సమర్థవంతమైన విధానాలు అమలుపరచడం.

## సుపరిపాలన సూచి

2019 సుపరిపాలన దినోత్సవం సందర్భంగా "సుపరిపాలన సూచి"ని (GOOD GOVERNANCE INDEX (GGI)) ప్రారంభించారు. పరిపాలనలోని విభిన్న కొలమానాలను ఆధారం చేసుకుని ఈ సూచిని విశిష్టంగా డిజైన్ చేశారు. ఇది పౌరుల అభిప్రాయాలకు పెద్ద పీట వేసే సూచి. ప్రస్తుత పాలనా విధానాల తీరుతెన్నులపై ప్రజలు అభిప్రాయాలు తెలియచేయవచ్చు.

రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు చేపట్టే వివిధ కార్యక్రమాల ప్రభావాన్ని మదింపు చేయడం కోసం రాష్ట్రాల్లో పరిపాలనా విధానాల తీరుతెన్నులన్నింటినీ మదింపు చేసే సార్వత్రిక కొలమానం ఇది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన గుణాత్మకమైన గణాంకాలన్నింటినీ పొందుపరిచి వాటిని సరిపోల్చడానికి వేదిక కల్పించడం GGI లక్ష్యం. దీని వల్ల రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు అవసరాలకు తగిన విధానాలు, వ్యూహాలు రూపొందించుకోవడం ద్వారా సుపరిపాలన మెరుగు పరుచుకోగలుగుతాయి.

సూచీ రూపొందించే సమయంలో పలు అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. తేలిగ్గా అర్థం అయ్యేలా, మదింపు చేసేలా నిలపడం, పౌరులకు ప్రాధాన్యం ఇవ్వడం; ఫలితాల సాధన, ఫలితాల మెరుగుదల; అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సార్వత్రిక వర్తింపు వంటి అంశాలన్నింటితోనూ దీన్ని రూపొందించారు.

## GGI పరిగణనలోకి తీసుకున్న 10 రంగాలు

- వ్యవసాయం, అనుబంధ రంగాలు
- వాణిజ్యం, పరిశ్రమలు
- మానవ వనరుల అభివృద్ధి
- ప్రజారోగ్యం
- ప్రభుత్వ మౌలిక వసతులు, యుటిలిటీలు
- ఆర్థిక పరిపాలన
- సామాజిక సంక్షేమం, అభివృద్ధి
- న్యాయం, ప్రజా భద్రత
- పర్యావరణం
- పౌర కేంద్రీకృత పాలన

మొత్తం 50 సూచీల ఆధారంగా ఈ 10 ప్రభుత్వ రంగాల పనితీరును మదింపు చేస్తారు. ఒక్కో రంగం కింద విభిన్న సూచిలకు భిన్నమైన వెయిటేజీ ఇవ్వడం ద్వారా వాస్తవిక విలువను మదింపు చేస్తారు.

చట్టాలను రద్దు చేయడం మరో ప్రాధాన్యతాంశం అని ప్రధాన మంత్రి ప్రకటించారు. వాజ్ పేయి జన్మదినోత్సవాన్ని సుపరిపాలన దినోత్సవంగా పాటించడం, అందుకు అంకితం అవుతామని ప్రతిజ్ఞ చేయడాన్ని మించిన పెద్ద నివాళి మరొకటి ఉండబోదని కూడా ఆయన స్పష్టం చేశారు. 2018 ఆగస్టు 16వ తేదీన వాజ్ పేయి అస్తమించారు. దేశ రాజధానిలో యమునా నదీ తీరంలోని ఆయన స్మారకానికి సదైవ అటల్ గా నామకరణం చేశారు. ■

# దార్శనికుని స్మరణలో...



**సామాజిక అభ్యున్నతి కోసం పండిట్ మదన్ మోహన్ మాలవ్య చేసిన కృషిని ప్రశంసిస్తూ గురుదేవులు రవీంద్రనాథ ఠాగూర్ ఆయన్ను మహా మనిషిగా పేర్కొనడం ఎంతో సమంజసం. ఒక విశ్వవిద్యాలయ నిర్మాణం కోసం వితరణశీలి అయిన కాశీ మహారాజు నుంచి భారీగా స్థలాన్ని సాధించడమేగాక, హైదరాబాద్ నిజాం నుంచి భారీ మొత్తంలో సొమ్మును కూడా ఆయన సాధించగలిగారు. చౌరీచౌరా సహాయ నిరాకరణోద్యమ విప్లవకారులను ఉరిశిక్ష నుంచి తప్పించడం వంటి పనులను నిర్వహించడం ఆయన్ను మహనీయునిగా ధ్రువీకరిస్తున్నాయి.**

**(జననం : డిసెంబరు 25 1861; మరణం : నవంబరు 12,1946)**

పండిట్ మదన్ మోహన్ మాలవ్య ఒక దార్శనికుడు. సంఘ సంస్కర్త, పాత్రికేయుడు, విద్యావేత్త, నాయకుడు. ఇలా మహనీయుడుగా ఎన్నదగిన మాలవ్య బహుముఖ వ్యక్తిత్వం కలిగిన విశిష్టవ్యక్తి. ప్రగతి వాదం, సంస్కృతీ తృష్ణ కలిగిన యువతరం దేశాన్ని పరిపాలించగలిగినపుడే దేశ స్వాతంత్ర్యం అర్థవంతం కాగలదని దార్శనికుడైన మాలవ్య ముందుగానే ఊహించారు. భారత రత్న పండిట్ మదన్ మోహన్ మాలవ్య 159వ జయంతి ఉత్సవాలను దేశం ఇపుడు జరుపుకుంటోంది. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన ఆయన వ్యక్తిత్వం మాత్రం తరతరాలుగా మనకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

ఆయన దార్శనికత ఫలితంగానే 1916లో బెనారస్ హిందూ

- **'సత్యమేవ జయతే' (సత్యం మాత్రమే జయిస్తుంది) అనే నినాదం మాలవ్యాజీ దేశానికి అందించిన వారసత్వం. మాండుకోపనిషత్తు లోని ఈ నినాదం మన జాతికే నినాదం కావాలని ఆయన పేర్కొన్నారు.**
- **హరిద్వార్ లోని హర్ కీ పౌడీలో గంగా హారతి ఇచ్చే సంప్రదాయానికి ఆయన శ్రీకారం చుట్టారు. హిందీ, గంగానది, గోమాత కోసం ఆయన ఎంతో అంకితభావంతో కృషి చేశారు.**

విశ్వవిద్యాలయం (బి.హెచ్.యు) రూపుదాల్చింది. ఎలాంటి లక్ష్య సాధనకైనా ఆ మహనీయుడు నిర్విరామంగా ఎంతో దృఢదీక్షతో కృషి చేసేవారు. ఆయన ఉక్కు సంకల్పం కారణంగానే బెనారస్ విశ్వవిద్యాలయం కోసం నిజామ్ నవాబు నుంచి భారీ మొత్తంలో విరాళం లభించింది. విశ్వవిద్యాలయం ఏర్పాటుకోసం విరాళం ఇవ్వడానికి తొలుత నిరాకరించిన నిజాం నవాబు, పాదరక్షలకే మాలవ్య వేలంపాట నిర్వహించారని, చివరకు నిజాం స్వయంగా వేలంలో పాల్గొని తన పాదరక్షలను భారీ మొత్తంతో కొనుగోలుచేసి తానే

> **"మాలవ్యను మించిన గొప్ప దేశభక్తుడిగా నేను వేరెవ్వరినీ పరిగణించను; నేను ఆయన్ను ఎప్పుడూ గౌరవిస్తాను. భారతీయుల్లో ఆయన కన్నా మిన్నగా సేవలందించిన వ్యక్తి నా దృష్టిలో ఎవరూ లేరు."**
>
> **మహాత్మా గాంధీ**

దక్కించుకున్నారని కథలుగా చెప్పుకుంటారు. భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడుగా మాలవ్య నాలుగు సార్లు పని చేశారు. అఖిల భారతీయ హిందూ మహాసభ వ్యవస్థాపకుడుగా వ్యవహరించారు. తన సిద్ధాంతాల విషయంలో ఆయన ఎప్పుడూ రాజీపడలేదు. మహనీయుడు మాలవ్యను 'తన అగ్రజుడు'గా జాతిపిత మహాత్మా గాంధీ ఎంతో గౌరవించేవారు.

1909లో లీడర్ పేరిట ఒక ఆంగ్ల పత్రికను మాలవ్య స్థాపించారు. గతంలో అలహాబాద్ నుంచి ప్రచురితమైన ఈ పత్రికను ప్రస్తుతం ప్రజ్ఞారాజ్ పేరిట ఉంది. న్యాయవాదిగా మాలవ్య కృషి ఎంతో చిరస్మరణీయం. 1922లో చౌరీ చౌరా సంఘటన కారణంగా మరణశిక్ష పడిన 170 మందికి రక్షణ కల్పించేందుకు న్యాయవాదిగా ఆయన ఎనలేని కృషి చేశారు. వారిలో 155 మందిని ఉరిశిక్ష నుంచి తప్పించారు. మిగిలిన వారి ఉరిశిక్షను తన వాదనా పటిమతో జీవిత ఖైదుగా మార్పించారు. 1916లో లక్నో ఒప్పందం ద్వారా ముస్లిములకు విడిగా ఓటర్ల జాబితా పెట్టడాన్ని ఆయన వ్యతిరేకించారు. గంగానది ఎలాంటి అడ్డంకులు, ఆటంకాలు లేకుండా ప్రవహించేందుకు వీలుగా గంగా మహాసభతో బ్రిటిష్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకునేలా బ్రిటిష్ పాలకులపై మాలవ్య ఎంతో ఒత్తిడి తెచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడైన మాలవ్యను గౌరవించుకునేందుకు 2015లో ఆయనకు మరణానంతరం భారత రత్న పురస్కారాన్ని ప్రకటించారు. ■

# ఇంధన విప్లవం దిశగా..

**వాతావరణంలో ప్రతికూలమైన మార్పులతో ప్రపంచమంతా తీవ్రమైన సవాలును ఎదుర్కొంటున్న తరుణంలో ప్రస్తుతం పునరుత్పాదక ఇంధనంపై దృష్టిని కేంద్రీకరించడం తక్షణావసరం. ఈ సవాలును స్వీకరించిన భారతదేశం, గత ఆరేళ్లలో పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఏకంగా రెండున్నర రెట్లు పెంచుకుంది. రానున్నకాలంలో ఈ సామర్థ్యం మరింత పెరగబోతోంది.**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2014వ సంవత్సరంలో అధికార బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి భారతదేశం పునరుత్పాదక ఇంధన ఉత్పాదనపై దృష్టిని కేంద్రీకరించింది. పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులపై జరిగిన 3వ ప్రపంచ సమ్మేళన మరియు ప్రదర్శనను (రీ ఇన్వెస్ట్-2020ను) ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, పునరుత్పాదక ఇంధన రంగంలో, పర్యావరణ రక్షణలో భారతదేశం చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయమని అన్నారు. 80 దేశాల నుంచి వచ్చిన ప్రతినిధుల నుద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, పునరుత్పత్తి ఇంధన ఉత్పాదన అతి తక్కువ వ్యవధిలోనే మెగావాట్ల నుంచి గిగావాట్ల స్థాయికి పెరగడం హర్షదాయకమని అన్నారు. 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే

3rd GLOBAL RE-INVEST
RENEWABLE ENERGY INVESTORS' MEET & EXPO
26-28 NOVEMBER 2020 • NEW DELHI, INDIA
NEW INDIA • NEW ENERGY

గ్రిడ్' అన్న నినాదం వాస్తవ రూపం దాల్చబోతున్నదని చెప్పారు. ఇంధన విప్లవం కోసం గత ఆరేళ్లలో దేశం ఎంతో దూరం పయనించిందన్నారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి సామర్థ్యం విషయంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద దేశంగా ఆవిర్భవించిందని, ఇపుడు మరింత వేగంగా పురోగమిస్తోందని అన్నారు. భారతదేశంలో ప్రస్తుతం పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి సామర్థ్యం 136 గిగావాట్లుగా ఉందని, మొత్తం సామర్థ్యంలో ఇది 36 శాతమని ప్రధాని అన్నారు.

### వికసిస్తున్న రంగం

- 2020 అక్టోబరు వరకూ మొత్తం విద్యుత్ ఉత్పత్తి 3,73,436 మెగావాట్లు కాగా, అందులో పునరుత్పాదక ఇంధనం వాటా 89,636 మెగావాట్లు. 2022 నాటికి 175 గిగావాట్లు, 2030 నాటికి 450 గిగావాట్లు ఉత్పత్తి చేయాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుంది. (ఒక గిగావాట్ అంటే వెయ్యి మెగావాట్లు, అంటే వంద కోట్ల వాట్లు)
- గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు సౌరశక్తి విప్లవంలో ఎంతో సంఘటితంగా పని చేస్తున్నాయి. అందువల్ల పునరుత్పాదక ఇంధన రంగంలో ఆ రాష్ట్రాలు అగ్రశ్రేణిలో సాగే అవకాశాలున్నాయి.
- ఇతర విద్యుత్ వనరులైన పవన, జీవాధార, జల విద్యుత్ ఉత్పత్తిపై



ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని పరిశీలించినపుడు ప్రభుత్వం 2035లోగా తన లక్ష్యాన్ని సాధించే సూచనలు కనిపిస్తున్నాయి.

- మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని రేవా ప్రాంతంలోని 15 వందల హెక్టార్లలో 750 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన అధునాతన భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టును ఇటీవలే ప్రారంభించారు. వాతావరణంలోకి కార్బన్ డయాక్సైడ్ విడుదల ఆగిపోవడానికి ఇది దోహదపడుతుంది. ఇది 2.60 కోట్ల చెట్లు నాటడంతో దీటైన ప్రయోజనాన్ని మనకు చేకూర్చుతుంది.
- అంతర్జాతీయ సౌరశక్తి కూటమి కార్యక్రమంపై భారతదేశం చొరవ తీసుకోవడం చెప్పుకోదగిన పరిణామం. జాతీయ సౌరశక్తి కార్యక్రమం ప్రకారం, సౌరశక్తి ఉత్పత్తిలో దేశం 2030లోగా స్వావలంబన సాధించాల్సి ఉంది. అందుకే సౌరశక్తి ఉపరకరణాల ఉత్పత్తిపై పూర్తిగా దృష్టిని కేంద్రీకరించారు.

## పారిస్ ఒప్పందం.. భారత్ విజయం

వాతావరణంలో ప్రతికూలమైన మార్పులను నియంత్రించి, ప్రతికూల ప్రభావశీలతను తగ్గించడంలో 2015వ సంవత్సరపు పారిస్ ఒప్పందం కీలకపాత్ర పోషించింది. ఈ ఒప్పందం ప్రకారం, ఈ శతాబ్దంలో ఉష్ణోగ్రతల పెరుగుదలను 2 డిగ్రీల సెల్సియస్ లేదా కనీసం 1.5 డిగ్రీల సెల్సియస్ వరకూ అదుపు చేయడానికి ప్రపంచంలోని 179 దేశాలు కట్టుబడ్డాయి. వాతావరణ పారదర్శక నివేదిక ప్రకారం పారిస్ ఒప్పందం ప్రకారం నిర్దేశిత లక్ష్య సాధనలో 20 దేశాల కూటమిలో ఒక్క భారతదేశమే విజయం సాధించింది. పర్యావరణ రక్షణతోపాటుగా, పునరుత్పాదక ఇంధన ఉత్పాదన లక్ష్య సాధనలో భారతదేశం కృషిని ఇది ప్రతిఫలిస్తోంది. ■

## ప్రాధాన్యతా కార్యక్రమం: మరింత గొప్ప సౌరశక్తి ప్రణాళిక కోసం పిఎం-కుసుమ్



ప్రధాన మంత్రి-కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్(పిఎం-కుసుమ్). వ్యవసాయ రంగాన్ని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించడానికి ఈ పథకం ఒక కీలక సాధనం రైతుల జీవితాలను సుసంపన్నం చేయాలన్న ప్రధాన లక్ష్యంతో ఈ పథకం రూపుదిద్దుకుంది. పునరుత్పాదక ఇంధన వనరులను సమర్థ వినియోగానికి, దేశవ్యాప్తంగా బలమైన సౌరశక్తి ప్రణాళికను తయారుచేయాలన్న సంకల్పంతో ఈ పథకాన్ని రూపొందించారు. భారతదేశం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థ కలిగిన దేశం.

రైతులు చాలా కాలంగా సేద్యపునీటి కోసం సంప్రదాయబద్ధమైన జలవిద్యుత్తు, థర్మల్ విద్యుత్ వినియోగానికి మాత్రమే అలవాటు పడ్డారు. అయితే నీటి కొరతతో సేద్యానికి నీరు అందకపోవడం కొన్నేళ్లుగా దిగుబడికి ఆటంకంగా మారుతోంది. అయితే, 2022కల్లా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 2019 ఫిబ్రవరిలో పిఎం-కుసుమ్ పథకాన్ని ప్రకటించింది. 2018-19 సంవత్సరపు కేంద్ర బడ్జెట్ లో ఈ పథకాన్ని తీసుకువచ్చారు.

వర్షాభావం, తగిన సేద్యపునీటి సదుపాయ లోపం కారణంగా, పదే పదే పంటనష్టం జరిగేది. పిఎం-కుసుమ్ పథకం ప్రకటనతో రైతులు సౌరశక్తి పంపులను ఏర్పాటుచేసుకుని సేద్యపునీటి సదుపాయం పొందగలుగుతున్నారు. తమ పొలాల్లోనే సౌరశక్తి ఫలకాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా వారు విద్యుదుత్పాదన చేయవచ్చు. అదనపు విద్యుత్తును విద్యుత్ పంపిణీ సంస్థలకు విక్రయించుకోవచ్చు. 2022కల్లా 25,750 మెగావాట్ల సౌరశక్తి ఉత్పాదనను లక్ష్యంగా పెట్టుకున్నందున గ్రామాలకు నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయవచ్చు. నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు, 2022కల్లా మూడు కోట్ల సేద్యపునీటి పంపులను సౌరశక్తితోనే నడిపించే అవకాశం ఉంది. ఈ పథకం అమలుకు లక్షా 40 వేల కోట్ల రూపాయలు వ్యయమవుతుంది. కేంద్ర ప్రభుత్వం,.. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చెరి రూ. 48,000 కోట్ల చొప్పున ఖర్చు చేస్తాయి. సౌరశక్తి పంపు విలువలో పది శాతం రైతులు భరించవలసి ఉంటుంది. దాదాపు రూ. 34,422 కోట్లను బ్యాంకు రుణాల ద్వారా కుసుమ్ పథకం కోసం మంజూరు చేస్తారు.

# "కుసుమ్" పథకంతో ద్వంద్వ ప్రయోజనాలు

**ఈ పథకం రైతులకు రెండు రకాలుగా ప్రయోజనాలు చేకూర్చుతుంది. మొదటిది... వారి సేద్యపునీటి కోసం ఉచితంగా విద్యుత్ అందిస్తుంది. రెండవది...వారు అదనంగా విద్యుత్తు ఉత్పత్తిచేసి విత్యుత్ గ్రిడ్ కు పంపించుకోవచ్చు. తద్వారా వారు అదనంగా కొంత డబ్బు ఆర్జించవచ్చు.**



## కుసుమ్ పథకం ప్రధానాంశాలు

**30%**
కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ

**30%**
వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ

**30%**
రైతులకు బ్యాంకులు రుణంగా ఇచ్చే మొత్తం

**10%**
సౌరశక్తి ఉపకరణాలు అమర్చుకోవడం కోసం రైతులు చెల్లించే మొత్తం

### ప్రయోజనాలు

రానున్న 25 సంవత్సరాల పాటు ఒక్కో భూ యజమానికి ఎకరాకు 60 వేల నుంచి లక్ష రూపాయలు వార్షిక ఆదాయం ఉంటుంది.

**భారీగా విద్యుత్ ఆదా..** సౌరశక్తి కారణంగా విద్యుత్ పొదుపుతోపాటుగా 30,800 మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. సౌరశక్తి ఉపకరణాలను అమర్చుకోవడం ద్వారా రైతులు సొంతంగా సౌరశక్తిని ఉత్పత్తి చేసుకోవచ్చు.

**ఈ ప్రయోజనాలను మీరు పొందవచ్చు...** కుసుమ్ యోజన కింద దరఖాస్తు చేసుకోవడానికి అధికారిక వెబ్. సైట్ HTTPS://MNRE.GOV.IN/ ను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవచ్చు.

## పథకంలోని మూడు విభాగాలు

**విభాగం ఎ:** వికేంద్రీకరించిన 10,000 మెగావాట్ల విద్యుత్ గ్రిడ్లను పునరుత్పాదక విద్యుత్ ఉత్పాదనా కేంద్రాలతో అనుసంధానించడం. సౌరశక్తితోపాటు, 500 కిలోవాట్ల నుంచి 2 మెగావాట్ల మధ్య సామర్థ్యంతో ఇతర పునరుత్పాదక ఇంధన ఆధారిత విత్యుత్ ప్లాంట్లను రైతు వ్యక్తిగతంగా లేదా రైతు సంఘంగా, లేదా సహకార సంఘాలుగా, పంచాయతీలుగా, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్.పి.ఒ.లు)గా ఏర్పాటు చేసుకుంటారు. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో 500 మెగావాట్ల కంటే తక్కువ సామర్థ్యంతో సౌరశక్తి, తదితర పునరుత్పాదక ఇంధన ఆధారిత ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడానికి విద్యుత్ పంపిణీ సంస్థలకు కూడా అనుమతి ఇవ్వవచ్చు.

**విభాగం బి:** సౌర విద్యుత్ తో పనిచేసే 20 లక్షల వ్యవసాయ పంపుల ఏర్పాటు. గ్రిడ్ తో అనుసంధానంలేని ప్రాంతాల్లో రైతులు ప్రస్తుతం తమ డీజిల్ పంపుల స్థానంలో సొంతంగా 7.5 హార్స్ పవర్ (హెచ్.పి.) వరకూ సామర్థ్యం కలిగిన సౌరశక్తి పంపులను ఏర్పాటు చేసుకోవడానికి తగిన సహాయం అందిస్తారు. 7.5 హార్స్ పవర్ (హెచ్.పి)కి మించిన సామర్థ్యం కలిగిన పంపులను కూడా అనుమతించవచ్చు కానీ, కేంద్ర ఆర్థిక సహాయం 7.5 హెచ్.పి సామర్థ్యం వరకు మాత్రమే లభిస్తుంది.

**విభాగం సి:** గ్రిడ్ తో అనుసందానమైన 15లక్షల గ్రిడ్లను సౌరవిద్యుత్ వ్యవసాయ పంపుల ద్వారా సౌరవిద్యుదీకరణ చేయడం. గ్రిడ్ తో అనుసంధానించిన వ్యవసాయ పంపులు కలిగిన రైతులకు అవసరమైన సహాయం అందుతుంది.

## తొలిదశలో డీజిల్ పంపుల స్థానంలో సౌరశక్తి పంపులు

"కుసుమ్ పథకం" తొలిదశలో డీజిల్ వినియోగంతో నడిచే పంపులను మాత్రమే సౌరశక్తితో విద్యుదీకరించేందుకు ఏర్పాటు చేశారు. అలాంటి 17.50 లక్షల సేద్యపునీటి పంపులను సౌరశక్తితో నడిపించేందుకు ఏర్పాట్లు చేస్తారు. ఈ చర్య డీజిల్ వినియోగాన్ని, ముడి చమురు దిగుమతిని అరికడుతుంది. పర్యావరణ రక్షణకు దోహదపడుతుంది. రైతు తన బంజరు భూమిని సౌరశక్తిని ఉత్పాదనకు వినియోగించుకోవచ్చు. ■

# రైతులకు సాధికారత



**వ్యవసాయదారుల సంక్షేమానికి సంబంధించి రైతుల్లో అయోమయాలు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా విమర్శిస్తూ, వారికి దీటైన జవాబిచ్చారు. గతంలో దశాబ్దాల తరబడి జరిగిన మోసం కారణంగా రైతులు అపోహలకు లోనవుతున్నారని అన్నారు. "ఇపుడు గంగాజలంలా పవిత్రమైన ఉద్దేశాలతో ప్రభుత్వ కృషి కొనసాగుతోంది." అన్నారు.**

రైతుల కోసం, వ్యవసాయ రంగంకోసం ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు తీసుకుంటోంది. గతంలో దశాబ్దాల తరబడి, ఇదివరకటి ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలపై రైతులు అనుమానాలు వ్యక్తం చేసేవారు. అయితే, ఇపుడు రైతుల హక్కులకు తగిన రక్షణ కలిగిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనితో రైతులు మరింత ఎక్కువ ఆదాయం ఆర్జిస్తున్నారు. తమ ఉత్పత్తులను ఫలానా మార్కెట్ విక్రయించాలన్న ఒత్తిడి కూడా ఇపుడు వారిపై లేదు. వారి ప్రయోజనాల కోసం పరిస్థితులను మెరుగుదలకు ప్రభుత్వం కృషి చేస్తూనే ఉంది. నల్లబజారులో యూరియా విక్రయాన్ని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంది. రైతులకు తగినంత యూరియా అందిస్తోంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు కనీస మద్దతు ధరను ఒకటిన్నర రెట్లు పెంచాలన్న వాగ్దానాన్ని కూడా ప్రభుత్వం నెరవేర్చింది.

పలు పథకాలు రైతులకు అండగా నిలుస్తున్నాయి. అయితే, వారిలో కొన్ని అపోహలు నెలకొన్నాయి. 19వ జాతీయ రహదారిలో భాగంగా తన సొంత నియోజకవర్గమైన వారణాసి పరిధిలో వారణాసి-ప్రయాగ్ రాజ్ ఆరు వరుసల ప్రాజెక్టు ప్రారంభించిన సందర్భంగా నవంబరు 30న ప్రధాని మాట్లాడుతూ, రైతుల సంక్షేమానికే తాను అంకితమై ఉన్నట్టు పునరుద్ఘాటించారు.

## ప్రధాన మంత్రి ప్రసంగం, ప్రధాన అంశాలు:

- కొత్త వ్యవసాయ సంస్కరణలతో రైతులకు కొత్త ప్రత్యామ్నాయాలను లభించాయి. వారికి చట్టపరమైన రక్షణలు అందుబాటులోకి వచ్చాయి. అదే సమయంలో పాత వ్యవస్థ కూడా కొనసాగుతుంది. ఎవరైనా పాత వ్యవస్థే కావాలనుకుంటే వారు అందులోనే కొనసాగవచ్చు.
- గతంలో నిర్దేశించిన మార్కెట్ కు బయట జరిగే లావాదేవీలు చట్టవిరుద్ధం. అయితే ఇప్పుడు మాత్రం మార్కెట్ బయట జరిపే లావాదేవీల కోసం చిన్నరైతు కూడా చట్టపరమైన చర్య తీసుకునే అవకాశం ఉంది.
- ప్రస్తుత ప్రభుత్వ పనితీరు రికార్డును పరిశీలించినపుడు సత్యం దానంతట అదే తెలుస్తుంది.
- 2014వ సంవత్సరానికి ఐదేళ్ల కిందట.. దాదాపు రూ. 6.5 కోట్ల విలువైన పప్పు దినుసులను రైతుల నుంచి సేకరించారు. ఇపుడు, అంటే ఆ తర్వాత ఐదేళ్ల కాలంలో రూ. 49,000 కోట్ల రూపాయల పప్పు దినుసుల సేకరణ జరిగింది. అంటే, సేకరణలో 75 రెట్ల పెరుగుదల నమోదైంది.
- 2014కి ఐదేళ్ల కిందట 2 లక్షల కోట్ల రూపాయల విలువైన ధాన్యం కొనుగోలు జరిగింది. ఇపుడు,..ఆ తర్వాత ఐదేళ్లలో మేం 5 లక్షల కోట్ల రూపాయల విలువైన ధాన్యాన్ని మించి కొనుగోలు చేశాం. ఇది, దాదాపు రెండున్న రెట్ల సొమ్ముతో సమానం.
- మార్కెట్ ల ఆధునికీకరణ కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. మార్కెట్ ల వ్యవస్థను, కనీస మద్దతు ధరను తొలగించేదే నిజమైతే ప్రభుత్వం అదే మార్కెట్ లపై అంత భారీగా ఎందుకు ఖర్చు చేస్తుంది?
- దేశంలోని పది కోట్ల రైతు కుటుంబాల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా సహాయం అందుతోంది. ఇప్పటివరకూ దాదాపు లక్ష కోట్ల రూపాయలు రైతుల ఖాతాలకు చేరింది.
- రైతు కుటుంబాల ఇబ్బందులను, బాధలను కూడా ప్రభుత్వం పరిష్కరిస్తోంది. ఈ రోజున వ్యవసాయ సంస్కరణలను అనుమానించే రైతులు కూడా భవిష్యత్తులో ఈ సంస్కరణలతోనే లాభపడతారని. ఆదాయాన్ని కూడా పెంచుకుంటారని ప్రధాన మంత్రి ఆత్మవిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ■

ప్రధాన మంత్రి ప్రసంగం కోసం క్యు.ఆర్. కోడ్.ను స్కాన్ చేయండి.
వ్యవసాయ సంస్కరణల బిల్లుకు సంబంధించి తప్పుదారి పట్టించే అంశాలేమిటి, నిజానిజాలేమిటి అన్నది న్యూ ఇండియా సమాచార్ అక్టోబరు 1-15 సంచికలో ప్రచురితమైంది. ఈ లింకు ద్వారా ఆయా వివరాలను చదువుకోవచ్చు. లింక్: HTTP://DAVP.NIC.IN/NIS/PDF/NIS%20ENGLISH%20 OCTOBER%20 1-15.PDF

# నూతన వ్యవసాయ చట్టాలు.. రైతులకు విస్తృతమైన మార్కెట్, మెరుగైన ధరలు

**రైతులకు సాధికారత కల్పించడానికే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తూ వస్తోంది. 2020 సెప్టెంబరు నెలలో పార్లమెంటు ఆమోదించిన వ్యవసాయ చట్టాలు, 2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధిని తెలియజేస్తున్నాయి.**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వాధినేతగా ఢిల్లీలో అధికారం పగ్గాలు చేపట్టిన నాటి నుంచి, వ్యవసాయ రంగాన్ని సంస్కరించడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించడం ప్రభుత్వం ప్రాధాన్యతగా మారింది. రైతుల స్థితిగతులను మెరుగుదల కోసం గత ఆరేళ్ల కాలంలో అనేక చర్యలు తీసుకున్నారు. 2022 కల్లా రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. బహుముఖ మార్గాలను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు, ముందస్తు కాంట్రాక్టు ఒప్పందాలు, తదితర అంశాల్లో రైతుల కోసం ఒక చట్టబద్ధమైన వ్యవస్థ ఏర్పాటుకు పార్లమెంటు గత సెప్టెంబరులో 3 చట్టాలను తీసుకువచ్చింది. రైతు ఉత్పత్తుల వ్యాపారం, వాణిజ్య (రక్షణ, సదుపాయాల కల్పన) చట్టం; ధరల హామీ, వ్యవసాయ సేవలకు సంబంధించిన రైతుల (సాధికారత, రక్షణ) ఒప్పంద చట్టం; నిత్యావసర సరకుల (సవరణ) చట్టం.. వంటి చట్టాలను పార్లమెంటు ఆమోదించింది.

**X అపోహలు: కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి)పై పంటల సేకరించడం నిలిచిపోతుంది.**

- వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలోని మార్కెట్ లో కాకుండా ఇతర చోట్ల పంటలను అమ్మితే ఇక మార్కెట్ లు పని చేయవు.
- వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కమిటీ (ఎ.పి.ఎం.సి)ల ఆధ్వర్యంలో పనిచేసే ఇ-నామ్ (e-NAM) వంటి పోర్టల్స్ భవిష్యత్తు ఏమిటి ?

**✓ వాస్తవాలు: కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి)పై వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ ఎప్పటిలా కొనసాగుతుంది, రైతులు తమ ఉత్పత్తులను ఎం.ఎస్.పి ధరలకే విక్రయించుకోవచ్చు.**

- మార్కెట్ ల కార్యకలాపాలు ఆగవు. గతంలో లాగానే వ్యాపారం కొనసాగుతుంది. మార్కెట్ ల్లోనే కాకుండా అదనంగా ఇతర ప్రాంతాల్లో కూడా తమ ఉత్పత్తులను విక్రయించుకునే ప్రత్యామ్నాయం కూడా రైతుల చేతుల్లో ఉంటుంది.
- ఇ-నామ్(e-NAM) ద్వారా వ్యాపార లావాదేవీలు కొనసాగుతాయి.
- పంటల ప్రాసెసింగ్ సంస్థలు, టోకు వ్యాపారులు, మధ్యవర్తులు, భారీ రిటెయిలింగ్ సంస్థలు, ఎగుమతిదార్లతో కార్యకలాపాలు సాగించడానికి రైతులకు కూడా సాధికారత లభిస్తుంది.
- పంటలు వేయడానికి ముందుగానే రైతులకు ధరలపై పూచీ ఉంటుంది. మార్కెట్ లో ఎక్కువ ధర ఉన్నపుడు సదరు ధరకే, అంటే కనీస ధర కంటే ఎక్కువకు పంటను విక్రయించుకునే

హక్కు రైతులకు ఉంటుంది.

- మార్కెట్ లో ధరపరంగా అనిశ్చితి తదితర ఇబ్బందులు ఇక రైతుకు ఉండవు. అది రైతు నుంచి స్పాన్సర్ కు బదిలీ అవుతుంది.
- రైతులకు మార్కెటింగ్ ఖర్చు తగ్గిపోయి, ఆదాయం పెరుగుతుంది.
- వివాదాల పరిష్కారానికి స్పష్టమైన కాలపరిమితితో కూడిన పటిష్టమైన యంత్రాంగం ఏర్పాటు చేశారు.
- వ్యవసాయ రంగంలో పరిశోధనకు, నూతన సాంకేతిక పరిజ్ఞానాన వినియోగానికి మరింత ఎక్కువ ప్రాధాన్యం.



## పెరిగిన కనీస మద్దతు ధర




**అంతర్ రాష్ట్ర వాణిజ్యానికి, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల మధ్య వాణిజ్యానికి ఎలాంటి అడ్డంకులు లేని ప్రోత్సాహం లభిస్తుంది. సంబంధిత రాష్ట్రాల వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ చట్టాలు నోటిఫై చేసిన మార్కెట్ల పరిధి దాటి చేసే వాణిజ్యానికి కూడా తగిన ప్రోత్సాహం ఉంటుంది.**

X **అపోహలు:** **కాంట్రాక్ట్ వ్యవసాయంలో రైతులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతారు. ధరల విషయంలో నిర్ణయం తీసుకోలేని స్థితి ఏర్పడుతుంది.**

- కొత్త వ్యవస్థ రైతులకు సమస్యగా పరిణమించవచ్చు.
- లావాదేవీలో వివాదం తలెత్తినపుడు భారీ కంపెనీలకే సానుకూలత ఉంటుంది.

✔ **వాస్తవాలు:** **కాంట్రాక్ట్ పద్ధతిలో రైతులకు పూర్తి అధికారం ఉంటుంది. తాము పండించిన ఉత్పత్తికి తమకు నచ్చిన ధరను ఖరారు చేసుకునే అవకాశం ఉంటుంది. మూడు రోజుల్లోగానే వారికి సొమ్ము ముడుతుంది.**

- కొనుగోలు చేసే వినియోగదారుడు నేరుగా వ్యవసాయ క్షేత్రం నుంచి ఉత్పత్తిని ఎంపిక చేసుకోవడానికి వీలుంటుంది.
- వివాదం తలెత్తిన పక్షంలో, పదే పదే కోర్టుకు వెళ్లవలసిన అవసరం ఉండదు. వివాదాల పరిష్కారానికి తగిన యంత్రాంగం స్థానికంగానే అందుబాటులో ఉంటుంది.
- రైతుల భూమిపై విక్రయం, లీజు, తనఖా వంటి కార్యకలాపాలను ఇది అరికడుతుంది.
- కాంట్రాక్ట్ కుదుర్చుకున్న వారి నుంచి అడ్వాన్స్ మొత్తం అందని పక్షంలో అలాంటి ఒప్పందాల నుంచి రైతులు ఎప్పుడైనా ఉపసంహరించుకోవచ్చు.
- కాంట్రాక్ట్ వ్యవసాయం అన్నది కొన్ని ప్రత్యేకమైన ఉత్పత్తులకు మాత్రమే పరిమితం. కొన్ని కాలవ్యవధులకు మాత్రమే వర్తిస్తుంది. ■

### *2014-2020 కాలంలో గణనీయంగా పెరిగిన కనీస మద్దతు ధర*

- ఎం.ఎస్. స్వామినాథన్ అధ్యక్షతలోని జాతీయ వ్యవసాయధారుల కమిషన్ సిఫార్సుల ప్రకారం, ఉత్పత్తికోసం రైతుకు ఖర్చయిన మొత్తానికి ఒకటిన్నర రెట్లకు సమానంగా కనీస మద్దతు ధర (ఎమ్.ఎస్.పి) ఉండేలా పలు వ్యవసాయ ఉత్పత్తుల కనీస ధరను పెంచారు.
- ధాన్యం ఎమ్.ఎస్.పి ని ప్రభుత్వం గత ఐదేళ్లలో 2.4 రెట్లు పెంచింది. ధాన్యంపై రైతులకు వాస్తవంగా చెల్లించిన మొత్తం రూ.4.95 లక్షల కోట్లు. అంతకు ముందు ఐదేళ్లలో చెల్లించింది రూ. 2.06 లక్షల కోట్లు మాత్రమే.
- పప్పు దినుసుల ఎమ్.ఎస్.పి హెచ్చింపు గరిష్ఠ స్థాయిలో 75 రెట్లు ఉంది. గత ఐదేళ్లలో ఏకంగా రూ. 49,000 కోట్లు చెల్లించారు. 2009-15 కాలంతో పోల్చుకుంటే ఇది భారీ మొత్తం. అప్పట్లో రూ. 645 కోట్లు మాత్రమే చెల్లించారు.
- గత ఐదేళ్లలో గోధుమలకుగాను రైతులకు చెల్లించిన ఎమ్.ఎస్.పి. 1.77 రెట్లు పెరిగి, రూ. 2.97 లక్షల కోట్లకు చేరింది. 2019-14 కాలంలో చెల్లించిన మొత్తం రూ. 1.68 లక్షల కోట్లుగా ఉంది.
- గత ఐదేళ్లలో నూనెగింజలు, కొబ్బరి కురిడీలకు చెల్లించిన ఎమ్.ఎస్.పి పది రెట్లు పెరిగింది. ఈ రెండు ఉత్పత్తులకు గాను వాస్తవంగా చెల్లించిన ఎమ్.ఎస్.పి మొత్తం రూ. 25 వేల కోట్లు. 2019-14 కాలంలో చెల్లించిన మొత్తం రూ. 2,460 కోట్లు మాత్రమే
- ఇక 2020వ సంవత్సరం రబీ సీజన్ లో 382 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ప్రభుత్వ అధీకృత ఏజెన్సీలు సేకరించాయి. ఇది గతంలో ఎప్పుడూ జరగని రికార్డు స్థాయి సేకరణ.



# సిక్కులతో ప్రత్యేక అనుబంధం

దశాబ్దాల తరబడి మూసుకుపోయిన కర్తార్ పూర్ సాహిబ్ కారిడార్ ను తిరిగి తెరిపించడం మొదలుకొని, శ్రీ గురునానక్ దేవ్ జీ 550వ జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం వరకూ.. ఇలా అన్ని విధాలా సిక్కుల హోదాను తిరిగి పరిపుష్టం చేయడానికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆయన ప్రభుత్వం ఎంతో కృషి చేసింది. సిక్కుల సంక్షేమం లక్ష్యంగా గత ఆరేళ్లలో అనేక సంస్థాగత చర్యలు కూడా తీసుకున్నారు.

**"గురునానక్ దేవ్ జీ ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. వాంకూవర్ నుంచి వెల్లింగ్టన్ వరకూ, సింగపూర్ నుంచి దక్షిణాఫ్రికా వరకు, అన్ని చోట్లా ఆయన సందేశాలు వినిపిస్తాయి. –"సేవక్ కో సేవా బన్ ఆయీ" అంటూ గురుగ్రంథ సాహిబ్ పేర్కొంటోంది. అంటే, సేవక్ లేదా సేవకుడి విధి సేవలందించడమే.. అని అర్థం. గత కొన్నేళ్లలో అనేక ముఖ్య ప్రాంతాల్లో సేవక్ లాగా సేవలందించే అవకాశం మనకు లభించింది. నాకు గురుసాహిబ్ ప్రత్యేక ఆశీర్వాదాలు ఉన్నాయని భావిస్తాను. ఎందుకంటే, తన పనిలో అతి సన్నిహితంగా మెలిగే అవకాశం ఆయన నాకు ప్రసాదించారు."**

**నరేంద్ర మోదీ, ప్రధాన మంత్రి**

కొన్నేళ్లపాటు సాగిన ఎడతెగని కృషితో శ్రీ కర్తార్ పూర్ సాహిబ్ కారిడార్ ను భక్తుల కోసం తిరిగి తెరిపించడంలో ప్రభుత్వం సఫలీకృతమైంది. గురునానక్ దేవ్ జీ 550వ జయంతి సందర్భంగా 2019 నవంబర్ లో కర్తార్ పూర్ సాహిబ్ కారిడార్ తిరిగి ప్రారంభమైంది. పంజాబ్ రాష్ట్రం, గురుదాస్ పూర్ జిల్లాలోని దేరా బాబా నానక్ కు, పాకిస్తాన్ కర్తార్ పూర్ లోని గురుద్వారా శ్రీ కర్తార్ పూర్ కు మధ్యలో కర్తార్ పూర్ సాహిబ్ కారిడార్ ఉంది.

- దీనికోసం ప్రభుత్వం రూ. 120 కోట్లు కేటాయించింది.
- యాత్రికులు భారతదేశం వైపు నుంచి ఏడాది పొడవునా పాకిస్తాన్ లోకి ప్రవేశించేందుకు, పాకిస్తాన్ లోని కర్తార్ పూర్ సాహిబ్ సందర్శనకు ఇది దోహదపడింది.
- ఈ కారిడార్ లో ప్రయాణికుల కోసం ఒక టెర్మినల్ తో సహా అధునాతనమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. రోజూ 15 వేల మంది యాత్రికులకు వసతి కల్పించేలా ఈ టెర్మినల్ నిర్మించారు.

### సిక్కు యువతకు సాధికారత

- 2014కి ముందు 18 లక్షల మంది సిక్కు విద్యార్థులకు మాత్రమే ఉపకార వేతనాలు అందించారు. అయితే, 31 లక్షల మంది సిక్కు విద్యార్థులకు ప్రీ/ పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు, మెట్రిక్, మెరిట్ కమ్ మీన్ స్కాలర్ షిప్పులు

## సిక్కుల వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజెప్పడం

- స్వదేశ్ దర్శన్ పథకం కింద, ఆనంద్ పూర్ సాహిబ్-ఫతేగఢ్ సాహిబ్ చంకౌర్ సాహిబ్-ఫిరోజ్ పూర్-అమృత్ సర్ ఖట్కర్ కలాన్-కలానౌర్-పాటియాలా వారసత్వ ప్రాంతాలతో ఒక పర్యాటక వలయం అభివృద్ధికి పర్యాటక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది.
- అమృత్ సర్, నాందేడ్ మధ్య ఒక ప్రత్యేక విమాన సర్వీసు ప్రారంభించారు.

## 1984 అల్లర్ల బాధితులకు న్యాయం

- 1984లో జరిగిన అల్లర్లలో బాధితులైన సిక్కులు దాదాపు 3 దశాబ్దాలకు పైగా న్యాయానికి నోచుకోలేదు. సిక్కులకు తగిన న్యాయం చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. 1984వ సంవత్సరపు సిక్కుల వ్యతిరేక అల్లర్ల కేసులపై విచారణా పరిధిని ప్రభుత్వం విస్తరించింది. అన్ని కేసుల్లోనూ విచారణను తిరిగి ప్రారంభించి, విచారణ ప్రక్రియను పూర్తి చేయించి, నిందితులకు న్యాయం దక్కేలా చేయడానికి ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్ కు) తగిన అధికారం ఇచ్చింది.
- నేరారోపణలపై విచారణ: మరింత లోతైన విచారణ కోసం 80 నేరారోపణ కేసులను సిట్ తిరిగి తెరిపించింది. సిట్ ఏర్పాటైన 3 నెలల్లోగానే పెద్దపెద్ద రాజకీయ నాయకులపై నేర నిర్ధారణ ప్రక్రియను పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నారు.
- దేశవ్యాప్తంగా బాధితులకు నష్టపరిహారం: 1984 అల్లర్ల బాధితుల కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల చొప్పున అదనపు మొత్తం అందజేశారు. సిక్కు వ్యతిరేక అల్లర్ల కారణంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పంజాబ్ రాష్ట్రానికి వలసపోయిన కనీసం 1,020 బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రాయోజిత పునరావాస పథకం కింద రూ. 2 లక్షల చొప్పున అందించారు.

## వివిధ చర్యల ద్వారా సిక్కుల డిమాండ్లను నెరవేర్చడం

- బలవంతపు మతమార్పిడులు, ఉగ్రవాద చర్యలు, ఇతర దుశ్చర్యల కారణంగా ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ నుంచి వచ్చిన సిక్కు శరణార్థులకు పౌరసత్వాన్ని మంజూరు చేశారు. పౌరసత్వ సవరణ చట్టం ద్వారా వారికి పౌర హోదా కల్పించారు.
- 370 ఆర్టికల్ రద్దు చేయడం ద్వారా జమ్ము కాశ్మీర్ లోని సిక్కు మైనారిటీలకు సమాన హక్కులు అందించారు; అలాగే, 1947వ సంవత్సరపు పశ్చిమ పాకిస్తాన్ సిక్కు శరణార్థులకు నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లు కూడా జారీ చేస్తున్నారు.
- శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ ఎన్నికల్లో పాల్గొనడానికి సంబంధించి సుదీర్ఘకాలంగా ఉన్న డిమాండ్ పరిష్కారం కోసం 2016వ సంవత్సరపు సిక్కు గురుద్వారా (సవరణ) చట్టాన్ని మరోసారి సవరించారు.
- 'బ్లాక్ లిస్ట్' కుదింపు: అమెరికా, యునైటెడ్ కింగ్ డమ్, కెనడా తదితర దేశాల్లో నివాసం ఉండే పలువురు సిక్కులు నిషిద్ధ జాబితా (బ్లాక్ లిస్ట్)లోనో, కేంద్ర ప్రతికూల వ్యక్తుల జాబితాలో కొనసాగుతూ వచ్చారు. దాదాపు 314 మందితో కూడిన జాబితాను ప్రభుత్వం భారీగా కుదించి, వారి సంఖ్యను రెండుకు చేర్చింది. ఈ చర్యతో వారు తమ కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి, భారతీయ వీసాను, విదేశాల్లో భారతీయ పౌరసత్వం కార్డును (ఒ.సి.ఐ కార్డును) పొందడానికి అవకాశం ఏర్పడుతుంది.
- జలియన్ వాలా బాగ్ స్మారకం: అమరవీరుల ప్రాణ త్యాగాలకు గౌరవిస్తూ వారికి నివాళులర్పించేందుకు జలియన్ వాలా బాగ్ లో జాతీయ స్మారక నిర్మాణం కోసం 2019వ సంవత్సరపు జలియన్ వాలాబాగ్ జాతీయ స్మారక చిహ్నం (సవరణ) బిల్లును ప్రభుత్వం తీసుకువచ్చింది.

అందించేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

- స్వావలంబన కోసం రూపొందించిన పలు పథకాలను ఇపుడు 10 లక్షల మంది సిక్కు యువకులకు వర్తింపజేస్తున్నారు. హునర్ హాట్, గరీబ్ నవాజ్ ఉపాధి పథకం, సీఖో అవుర్ కామావో, నయా మంజిల్ వంటి పథకాల ద్వారా వారు ఉపాధి అవకాశాలను పొందుతున్నారు.
- వెనుకబడిన ప్రాంతాల కోసం నిర్దేశించిన పి.ఎమ్ జన వికాస్ కార్యక్రమం వంటి సామాజిక మౌలిక సదుపాయాల నిర్మాణ పథకాలను సిక్కులు ప్రాబల్యం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అమలు చేస్తున్నారు.
- గురునానక్ దేవ్ జీ బోధనలపై పరిశోధనకు ప్రోత్సాహం: అమృత్ సర్, గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయంలో జాతీయ మతాంతర అధ్యయన సంస్థను ఏర్పాటు చేస్తున్నారు. సౌభ్రాతృత్వాన్ని, భిన్నసంస్కృతులపై అధ్యయనాన్ని ప్రోత్సహించేందుకు ఈ సంస్థను నెలకొల్పుతున్నారు. ఇందుకోసం రూ. 67 కోట్లు మంజూరయ్యాయి. యునైటెడ్ కింగ్ డమ్, కెనడా లోని ఒక్కో విశ్వవిద్యాలయంలో గురునానక్ దేవ్ జీ అధ్యయన పీఠాలు ఏర్పాటు చేశారు. ■

# స్థిరంగా కోలుకుంటున్న ఆర్థికవ్యవస్థ

**2020-21 రెండో త్రైమాసిక ఫలితాలు సానుకూలంగా కోలుకుంటున్న దృశ్యాన్ని ఆవిష్కరించటంతో భారత్ పురోగతి విజయ గాథ వచ్చే ఆర్థిక సంవత్సర ఆరంభం నాటికి గాడిలో పడబోతోంది. ఆర్థిక వ్యవస్థ కోలుకునే తీరు V ఆకారపు చిత్రపటంలా ఉంటుందని గణాంకాలు చెబుతున్నాయి.**



ఎన్నడూ ఎరగని మహమ్మారి సంక్షోభం ప్రపంచమంతటా జీవితాలను, ఉద్యోగాలను, ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలం చేసింది. ఈ ప్రభావానికి భారత్ మినహాయింపేమీకాదు. కాకపోతే, ప్రత్యేకంగా కనిపించిందల్లా ఈ తొమ్మిది నెలల కాలంలో ప్రభుత్వం, ప్రజలు, ఆర్థికవ్యవస్థ ప్రతిస్పందించిన తీరు మాత్రమే.

స్పందించే గుణమున్న ప్రభుత్వం, భారత ప్రజల స్వభావం, కోలుకునే స్వభావమున్న ఆర్థిక వ్యవస్థ అన్నీ కలిసి మహమ్మారి పీడిత దేశం దశలవారీగా కోలుకోవటానికి దోహదం చేశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ పాకేజ్ ప్రకటించి, కరోనా సృష్టించిన దారుణం నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడుతూ స్వావలంబన సాధన లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులోని భాగస్వాములు అత్యధిక భాగం చాలా బాగా స్పందించి ఐకమత్యంతో పని చేశారు. ఆ విధంగా పేరెన్నికగన్న భారతదేశ ఎదుగుదలను గాడిలో పెట్టారు.

ఇలా తిరిగి కోలుకోవటం సాగుతూ ఉండగానే అనేక రంగాలు ఆశలు రేకెత్తిస్తూ చిగురించటం మొదలుపెట్టాయి. భారత వ్యవసాయరంగం తన సత్తా చాటుతూ 2020 ఏప్రిల్-సెప్టెంబర్ లో 3.4 శాతం ఎదుగుదల చూపింది. అంటే, కరోనా విజృంభించిన రెండు త్రైమాసికాల సమయం అది.

కోవిడ్ బారి నుంచి ఆర్థిక వ్యవస్థను కాపాడే దిశలో ప్రధాని ప్రకటించిన విధానపరమైన ప్యాకేజీలకు, చూపిన చొరవకు భారత వ్యాపారాలు కూడా బాగా స్పందించాయి. నిజానికి ఇదే తయారీ రంగం, ఎదుగుదలను జులై-సెప్టెంబర్ మధ్య కాలంలో బాగా పెంచి పెంచి ధనాత్మక దిశలో 0.6 శాతం సాధించింది. అంతకుముందు త్రైమాసికంలో 39.3శాతం తగ్గటం గమనార్హం.

విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా రంగాలు కూడా రెండో త్రైమాసికంలో 4.4 % ఎదిగాయి. అంతకుముందు మూడు నెలల కాలంలో, అంటే 2020 ఏప్రిల్-జూన్ కాలంలో 7% కుంచించుకుపోవటం గమనార్హం. ఏప్రిల్-సెప్టెంబర్ కాలంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు నిరుడు ఇదే కాలంతో పోల్చినప్పుడు 30 బిలియన్ డాలర్లకు పెరిగి 15% పెరుగుదలను చాటాయి.




- తయారీ రంగపు కొనుగోలు నిర్వహణా సూచి అక్టోబర్ లో ఈ దశాబ్దానికే అత్యధికమైన 58.9 స్థాయికి చేరి నవంబర్ లో 56.3 దగ్గర నిలిచింది. పిఎంఐ సూచీ కూడా ఏడు నెలల తగ్గుదల నుంచి బైటపడి అక్టోబర్ లో 54.1 కి, నవంబర్ లో 53.7 కి పెరిగింది. 2020-21 ద్వితీయార్థం దిగుబడి ఎదుగుదల రెండో త్రైమాసికాన్నే ప్రతిబింబించబోతోంది. నవంబర్ లో ఒక మోస్తరుగా ఉన్నప్పటికీ తయారీరంగం చురుగ్గా సాగుతోంది.

## సానుకూల ఎదుగుదల సూచికలు

| రంగం | ఆర్థిక సంవత్సరం 2019-20 | | ఆర్థిక సంవత్సరం 2020-21 | |
|---|---|---|---|---|
| | | 1వ త్రైమాసికం | 2వ త్రైమాసికం | 1వ త్రైమాసికం |
| 2వ త్రైమాసికం వ్యవసాయం 3.4 | | 3 | 3.5 | 3.4 |
| తయారీ రంగం | 3 | -0.6 | -39.3 | 0.6 |
| విద్యుత్ /గ్యాస్ | 8.8 | 3.9 | -7 | 4.4 |
| నిర్మాణ రంగం | 5.2 | 2.6 | -50.3 | -8.6 |
| పర్యాటకం | 3.5 | 4.1 | -47 | -15.6 |

*(అంకెలు శాతంలో)*






ఫిబ్రవరి తరువాత మొదటిసారిగా అక్టోబర్, నవంబర్ నెలల్లో జి.ఎస్.టి వసూళ్ళు లక్ష కోట్లు దాటాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్నాయనటానికి ఇదొక సూచిక. అన్ని ఆంక్షలూ సడలించాక వ్యాపార కార్యకలాపాలు పునరుద్ధరించబడ్డాయి.

**ఐఎమ్ఎఫ్ మాటల్లో చెప్పాలంటే, ఆత్మ నిర్భర్ భారత్ కింద మూడు దశల్లో ఇచ్చిన 29 లక్షల 87 కోట్ల ఆర్థిక ప్యాకేజీ భారత ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటునిచ్చింది. ఈ ప్యాకేజీ విలువ భారత జిడిపి లో 15%.**

ఈ ఏడాది ఎర్రకోట నుంచి ఇచ్చిన "ప్రపంచం కోసం మేక్ ఇన్ ఇండియా" అనే పిలుపుకు అనుగుణంగా ఉత్పత్తుల పెరుగుదలకి ఆరోగ్యకరమైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు దోహదం చేస్తాయి. ప్రపంచానికి భారత్ ఒక పారిశ్రామిక హబ్ గా రూపొందించే మరో ప్రాజెక్ట్ ఇప్పుడిప్పుడే రూపుదిద్దుకునే దశలో ఉంది.

దీనికి కొనసాగింపుగా బొగ్గు (11.6%), విద్యుత్ (10.5%), ఎరువులు (6.3%), సిమెంట్ (2.8%) రంగాలు నిరుడు అక్టోబర్ లో కంటే ఈ ఏడాది అక్టోబర్ లో ఆరోగ్యకరమైన ఎదుగుదల చాటుకున్నాయి. ఖరీఫ్ పంటల అద్భుతమైన దిగుబడి, విద్యుత్ వినియోగం పెరుగుదల, రైలు రవాణా వసూళ్ళు, ఆటోమొబైల్స్, ద్విచక్రవాహనాల అమ్మకాల పెరుగుదల, మెరుగైన టోల్ వసూళ్లు, జి.ఎస్.టి వసూళ్ళు మళ్లీ కోవిడ్ ముందునాటి స్థితికి చేరటం.. ఇవన్నీ ఆర్థికవ్యవస్థ కోలుకోవటానికి నిదర్శనాలు.

తయారీ రంగ పిఎంఐ అక్టోబర్ లో 58.9, నవంబర్ లో 56.3 ఉండటంతో ఈ దశాబ్దంలోనే అత్యంత బలమైన స్థితికి చేరేలా కోలుకున్నట్టు చాటుకున్నాం. సేవారంగపు పిఎంఐ కూడా అక్టోబర్ లో 54.1 కి పెరిగింది. నవంబర్ లో అది 53.7 ఉండటం కూడా కోలుకోవటానికి నిదర్శనం. జులై - సెప్టెంబర్ మధ్య సంకోచం అంతకు ముందు త్రైమాసికంలో 23.9 ఉండగా తరువాత కాలంలో అది 7.5 కే పరిమితం కావటంతో మొత్తంగా ఆర్థికరంగ పనితీరు, అంచనాకంటే మెరుగ్గా ఉంది. ఈ రకమైన కోలుకుంటున్న తీరును గమనించటం వల్లనే మొత్తం ఆర్థిక సంవత్సరపు జిడిపి తగ్గుదల, పాత అంచనాల కంటే చాల తక్కువగా ఉంటుందని స్వతంత్ర కన్సల్టెన్సీలు అంటున్నాయి.

కేర్ రేటింగ్స్, నోమురా, ఐసిఆర్ఎ, హెచ్.డి.ఎఫ్.సి, ఐ.డి.ఎఫ్.సి ఫస్ట్, క్వాంట్ ఎకో, బ్రిక్ వర్క్ రేటింగ్స్ లాంటి సంస్థలు గతంలో ఇచ్చిన నిరాశాజనకపు అంచనాలను ఇప్పుడు మార్చుకున్నాయి. రెండో త్రైమాసికంలో కోలుకుంటున్న ధోరణి చూశాక ఈ సంస్థల రేటింగ్స్ గతంలో చూపిన 8.2-11 శాతం తగ్గుదలను కొంత తగ్గిస్తూ 7-9 శాతంగా మార్చాయి.

ఇంకాస్త ముందుకెళ్ళి అధిక శాతం ఆర్థికవేత్తలు 2021-22 ఆర్థిక పురోగతి 10 శాతం పైగా ఉంటుందని అంచనా

ఈ-వే బిల్లుల తయారీ అక్టోబర్ లో అత్యధికం




2020 అక్టోబర్ లో అత్యధిక సంఖ్యలో వే బిల్లులు తయారయ్యాయి. అంటే, పన్ను చెల్లింపుల తరువాత సరకు ఒకచోట నుంచి మరొక చోటుకు రవాణా జరిగింది.

## ఆటోమొబైల్ అమ్మకాల్లో పెరుగుదల



- అన్ని రకాల (రెండు, మూడు, నాలుగు చక్రాల) వాహనాల ఉత్పత్తి ఈ అక్టోబర్ లో 28,30,153. నిరుడు ఇదే నెలలో ఆ సంఖ్య 20,86,479
- ఈ అక్టోబర్ లో ప్రయాణ వాహనాల అమ్మకాలు నిరుడు అక్టోబర్ కంటే రికార్డు స్థాయిలో 14.19% పెరిగాయి.
- ద్విచక్ర వాహనాల విభాగంలో గత అక్టోబర్ కంటే ఈ అక్టోబర్ లో అమ్మకాలు 16.88% పెరిగాయి.

లాక్ డౌన్ సమయంలో అమ్మకాలు బాగా పడిపోవటంతో దెబ్బతిన్న ఆటోమొబైల్ రంగం గణనీయమైన ఎదుగుదల ప్రదర్శించింది. అక్టోబర్ లో పండుగ సీజన్ వాహనాల అమ్మకాల పెరుగుదలను చూసింది.

వేశారు. కోవిడ్ కారణంగా ఆర్థిక వ్యవస్థ మీద పడిన దారుణ ప్రభావం ముగిసినట్టేనని, కోలుకుంటున్న ఫలితంగా వచ్చే కొద్దీ త్రైమాసికాలలోనే రెండంకెల ఎదుగుదల నమోదు కావచ్చునని అంచనా వేస్తున్నారు.

### మూడీ, గోల్డ్ మాన్ శాక్స్, బార్క్ లేస్ మెరుగైన రేటింగ్స్

కరోనా కాలంలో అభివృద్ధి శాతం ప్రతికూలంగా మారి -23.9% చేరింది. రెండో త్రైమాసికంలో -12% అవుతుందని నిపుణులు అంచనా వేశారు. కానీ, వాళ్ల అంచనాలు తప్పని తేలుస్తూ ఆర్థిక వ్యవస్థ -7.5% దగ్గర నిలిచింది. ఇందులో సిమెంట్, స్టీల్, వ్యవసాయం, తయారీరంగం కీలకపాత్ర పోషించాయి. ఆర్థిక వ్యవహారాల విభాగం వారి నెలవారీ 'ఆర్థిక సమీక్ష-నవంబర్ 2020' ప్రకారం ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు కోలుకుంటూ చిత్రపటంలో V ఆకారాన్ని (అంటే పడిపోయి మళ్ళీ తిరిగి పైకి ఎగబాకింది) చూపుతోంది. ప్రభుత్వ పట్టుదలవల్లనే అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు సానుకూలమైన రేటింగ్స్ ఇచ్చాయి. మూడీ సంస్థ 2021 అంచనాలను 8.1% నుంచి 8.6% కి పెంచింది. గోల్డ్ మన్ శాక్స్, బార్ క్లేస్ కూడా తమ అంచనాలను మార్చుకున్నాయి. ఆక్స్ ఫర్డ్ ఎకనమిక్స్ నివేదిక ప్రకారం భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి వేగంగా కోలుకుంటోంది. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) ప్రపంచ ఆర్థిక పరిస్థితి మీద తాజా నివేదికలో భారత్ ను అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా పేర్కొంది. భారత్ ఆర్థికాభివృద్ధి రేటు 2021 లో 8.8 శాతం ఉంటుందని, అది ప్రపంచంలోనే అత్యధికమని ఐఎంఎఫ్ చెప్పింది.

### ఒక వ్యూహాత్మక విజయం

సవాళ్ళను నేరుగా ఢీకొనాలన్న ప్రధాని మోదీ వ్యూహం వల్ల మిగతా దేశాలకంటే కరోనాను సంతృప్తికరంగా నియంత్రించటంలో భారత్ విజయం సాధించింది. మొదటి లాక్ డౌన్ విధించిన మరుసటి రోజే 2020 మార్చి 25న ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద రూ. 1.70 లక్షల కోట్ల ప్యాకేజ్ ప్రకటించడమే అందుకు ఉదాహరణ.

ప్రధాని తన సహజ శైలిలో ఈ విషయంలో భాగస్వాములందరినీ విశ్వాసం లోకి తీసుకుంటూ వాళ్లతో వర్చువల్ సమావేశాలు

## పిఎఫ్ ఖాతాల్లో పెరుగుదల




భవిష్యనిధి (ఇపిఎఫ్ఒ) లో కొత్తగా చేరినవారి సంఖ్య ఆగస్టులో 10.05 లక్షలు అయింది. 2020లో సగటున ప్రతినెలా 7 లక్షల మంది ఉద్యోగులు ఖాతాలు తెరచారు. ఈ సంఖ్య పెరగటమంటే కంపెనీలు కొత్తవాళ్ళకు ఉద్యోగాలిస్తున్నాయని అర్థం.




ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజి వలన స్వదేశీ ఉత్పత్తికి ప్రోత్సాహం లభించింది. దిగుమతుల కంటే ఎగుమతులు వేగంగా పెరగటం వలన వాణిజ్యలోటు తగ్గింది.



**పారిశ్రామిక కార్యకలాపాలు మామూలు స్థాయికి రావటం, వ్యవసాయం, విద్యుత్ లాంటి ప్రజా వినియోగ రంగాలు సానుకూలంగా ఎదగటం వలన భారత దేశపు జిడిపి మళ్లీ పుంజుకొని మూడు నుంచి నాలుగో త్రైమాసికంలోకి వెళ్ళేసరికి ధనాత్మకతలోకి అడుగుపెడుతుంది.**

జరిపారు. ఫార్మా సంస్థలు, డాక్టర్లు, సామాజిక సంస్థలు, వ్యవసాయ, విద్యుత్, విద్య, ఐటి సహా వివిధ రంగాల ప్రజలు వీరిలో ఉన్నారు. జాతీయ భద్రత తదితర కీలక అంశాలపట్ల తన అంకిత భావాన్ని ప్రధాని పునరుద్ఘాటించారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను విశ్వాసంలోకి తీసుకున్నారు. ఈ కృషి వలన నిరుపేదలకు సాయం అందటం మాత్రమే కాదు, సంస్థలను ఉత్పత్తికి ప్రోత్సహించింది. అది ప్రధానమైన నిర్మాణాత్మక సంస్కరణలకు దారితీసింది.

ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యమిస్తూ, స్వావలంబనకోసం "ఉద్దేశ్యం, కలుపుకుపోవటం, పెట్టుబడి, మౌలిక వసతులు, నవకల్పన" అనే ఐదు మంత్రాలను ప్రధాని ఉద్బోధించారు. ఇందుకోసం ప్రభుత్వం "భూమి, కార్మికశక్తి, ద్రవ్యత్వం, చట్టం" – ఈ అంశాలపై కూడా అదే దృష్టి పెట్టింది.

ప్రధాని ప్రకటన అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఐదు విడతల ఆర్థిక ప్యాకేజి ప్రకటించారు. అది ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం.

ఉత్పత్తిని, సరఫరాలను క్రమబద్ధం చేయటం ద్వారా ఎంఎస్ఎంఇ రంగాన్ని బలోపేతం చేయటానికి సంస్కరణల అవసరాన్ని ఆర్థికమంత్రి మొదటి రోజు స్పష్టంగా చెప్పారు. రెండో రోజు ఆమె రైతులకు, కార్మికులకు, వీధి వర్తకులకు, ప్యాకేజీ ప్రకటించారు. ఆ విధంగా ఉపాధి సృష్టి, గృహవసతి మీద దృష్టి సారించారు. మూడో రోజు వ్యవసాయోత్పత్తి, పశుగణాభివృద్ధి మీద కేంద్రీకరించారు. నాలుగో రోజు మౌలిక వసతుల మెరుగుదల మీద మాట్లాడారు. ఇక చివరి రోజు గ్రామీణ, ఆరోగ్య మౌలిక సదుపాయాల మెరుగుదలకోసం సంస్కరణలు ప్రకటించారు. దీన్నిబట్టి ప్రధాని ఆత్మనిర్భర్ భారత్ సాకారానికి ఒక ప్రణాళిక రూపొందించారని అర్థమవుతుంది. ఈ సంస్కరణలు అకస్మాత్తుగా ప్రవేశపెట్టినవి కావు. దీర్ఘకాల ప్రణాళికతో బాగా ఆలోచించి రూపొందించిన వ్యూహంలో భాగం.

నిరుపేదలకు ఆహార ధాన్యాలు, జన్ ధన్ ఖాతాల్లోకి నగదు బదిలీ, రైతులకు సమ్మాన్ నిధి, వలస కార్మికులకు ఇంటికి దగ్గర్లోనే ఉపాధి కల్పన లాంటి పథకాలను విజయవంతంగా అమలు చేయటంతోబాటు జి.ఎస్.టి వసూలు సజావుగా సాగటం ఆర్థిక

## ఊహలకు మించిన పరిశ్రమ ఆదాయం




**కంపెనీల ఆదాయం పెరుగుదల -2.1% ఉంటుందని అంచనావేయగా అవి 26 శాతం పెరుగుదల నమోదు చేసుకున్నాయి. ఆటోమొబైల్ రంగంతోబాటు ఐటి, ఫార్మా, సిమెంట్ కంపెనీలు లాభాల్లో బలమైన ఎదుగుదల ప్రదర్శించాయి.**

## రికార్డు స్థాయిలో విదేశీ మారకద్రవ్య నిల్వలు




**విదేశీ మారకద్రవ్య నిల్వలు సరికొత్త ఘనత సాధించాయి. రికార్డు స్థాయిలో 575 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది ముందెన్నడూ లేనంత స్థాయి. బంగారం నిల్వలు కూడా 1.328 బిలియన్ డాలర్ల స్థాయికి పెరిగాయి.**

## వ్యవసాయంలో స్థిరమైన ఎదుగుదల

- భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వ్యవసాయం. కరోనాలో దీని ఎదుగుదల రికార్డు స్థాయిలో ఉంది. 2020-21 తొలి సగంలో వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు కూడా 43.4 శాతం పెరిగాయి.
- ఇదే కాదు, ఈ ఏడు ఆహారధాన్యాల ఉత్పత్తి 29.8 కోట్ల టన్నులని అంచనా. 2018-19లో అది 285.21 మిలియన్ టన్నులు, 2019-20 లో 291.95 మిలియన్ టన్నులు.
- నిరుడు పప్పుధాన్యాల ఉత్పత్తి 23.02 మిలియన్ టన్నులు కాగా, ఈ ఏడాది 25 మిలియన్ టన్నులు ఉండవచ్చునని అంచనా వేశారు.

## విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల రికార్డు స్థాయి పెరుగుదల

- కరోనా సంక్షోభం ఉన్నప్పటికీ దేశానికి 2020-21 ఏప్రిల్-ఆగస్టులో 27.1 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. ఇది నిరుటి 23.35 బిలియన్ కంటే 16 శాతం ఎక్కువ.
- వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రకారం ఈ కాలంలో మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 13% పెరిగి 35.73 బిలియన్ డాలర్లకు చేరింది. అదే 2019-20 మొదటి ఐదు నెలల్లో చూస్తే 31.60 బిలియన్ డాలర్లు.
- 2008-14 మధ్య 23137 కోట్ల డాలర్ల విదేశీ ప్రత్యక్షపెట్టుబడులు రాగా, 2014-20 లో 55% పెరిగాయి.

వ్యవస్థ సరైన దిశలో సాగుతున్నదనటానికి సంకేతంగా మారింది.

### అభివృద్ధికి కీలకమవుతున్న తయారీరంగం

ఆర్థికవ్యవస్థను ముందుకు నడిపే ముఖ్యమైన చోదక శక్తులలో తయారీ రంగం ఒకటి. ఎదుగుదలను నడపగలిగే సామర్థ్యం దానికుంది. జిడిపి లో 15% వాటా ఉండటంతోబాటు దేశ కార్మికశక్తిలో దీని వాటా 12%. దాదాపు 250 పరిశ్రమల మీద దీని ప్రభావముంది.

భారతదేశాన్ని ప్రపంచ తయారీరంగపు హబ్ గా మార్చటానికి ప్రభుత్వం కీలకమైన చర్యలు తీసుకుంది. ఇందుకోసం 10 రంగాలకు రూ. 1.5 లక్షలు ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకంగా (పిఎల్ఐ) ప్రకటించింది.

మెరుగైన అవకాశాలు కల్పించటం ద్వారా భారత్ ను పెట్టుబడులకు అనుకూలమైన కేంద్రంగా మార్చటం దీని లక్ష్యం. ఇది ప్రపంచవ్యాప్తంగా తయారీరంగంలో పోటీ వాతావరణం

డిజిటల్ ఆర్థిక వ్యవస్థ

# నిజాయితీని, పారదర్శకతను ప్రోత్సహించే సంస్కృతి

**ప్రధాని నరేంద్ర మోదీ 2016 లో తీసుకున్న పెద్దనోట్ల రద్దు నిర్ణయం కేవలం నల్లధనాన్ని అదుపుచేయటమే కాదు, దేశాభివృద్ధిలో ఒక మైలురాయి అని కూడా రుజువు చేస్తోంది. అది యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్ ( ఏకీకృత చెల్లింపుల సమన్వయం) వేదిక కింద వివిధ యాప్స్ ద్వారా డిజిటల్ లావాదేవీలకు సమర్థవంతమైన మౌలిక వసతిని కల్పించినట్లయింది.**




BHIM
BHARAT INTERFACE FOR MONEY







### భీమ్ యాప్ లక్షణాలు

- అన్ని రకాల ఫోన్లలోనూ పని చేస్తుంది.
- 189 బ్యాంకులతో అనుసంధానమవుతుంది.
- 24 గంటలూ అందుబాటులో ఉంటుంది.
- సులువైన చెల్లింపు విధానం
- 20 భాషల్లో అందుబాటు
- అన్ని క్యు ఆర్ కోడ్ ల మీద పని చేస్తుంది.
- 108 పైగా బ్యాంకులతో అనుసంధానం చేయవచ్చు.

పెద్దనోట్ల రద్దు తరువాత డిజిటల్ లావాదేవీల కోసం ప్రభుత్వం భీమ్ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. దీనివల్ల యావద్దేశం నేడు డిజిటల్ లావాదేవీల సంస్కృతికి అలవాటు పడటం చూస్తున్నాం. కరోనా కాలంలో ఈ డిజిటల్ లావాదేవీలు ఏ స్థాయికి వెళ్ళాయో చూస్తే నాలుగేళ్ల కిందట వేసిన పునాది ఇప్పుడు దేశాన్ని అభివృద్ధిలో ఉన్నత స్థానానికి తీసుకెళ్ళటానికి పనికొచ్చిందని అర్థమవుతుంది.

ప్రధాని నరేంద్ర మోదీ అన్నట్టుగా " యావత్ ప్రపంచం నగదు రహిత సమాజం వైపు వెళుతోంది. నగదు లావాదేవీలన్నీ ఎలక్ట్రానిక్ పద్ధతిలో జరపవచ్చు. కొనుగోళ్లకూ, బిల్లుల చెల్లింపుకూ ఇదే మార్గం. మొదట్లో కాస్త ఇబ్బందిగా అనిపించవచ్చు, అలవాటుగా మారాక చాలా సులువవుతుంది."

## భీమ్ యాప్: జేబులో కొత్త బ్యాంక్

భీమ్ యాప్ మీ మొబైల్ ఫోన్ లో కొత్తగా ఒక ప్రతిష్ఠా చిహ్నం అయింది. ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఎర్రకోట బురుజు నుంచి మాట్లాడుతూ, "ఆన్ లైన్ డిజిటల్ లావాదేవీలు ఎంత వేగంగా పెరుగుతున్నాయో మీరు చూడవచ్చు. భీమ్ యుపిఐ యాప్ చూడండి" అన్నారు. ఒక్క నవంబర్ నెలలోనే భీమ్ యాప్ ద్వారా రూ. 3.9 లక్షల కోట్లకు పైగా లావాదేవీలు జరిగాయంటేనే అదొక గర్వకారణం. మారుతున్న పరిస్థితులను ప్రజలు ఆమోదించారని చెప్పటానికి ఇదొక అద్భుతమైన ఉదాహరణ. నవంబర్ లో యుపిఐ-భీమ్ యాప్ ద్వారా 221 కోట్ల లావాదేవీలతో అత్యధికంగా రూ. 3,86,000 కోట్ల డబ్బు డిజిటల్ రూపంలో బదలీ అయింది. నిరుటితో పోల్చుకుంటే, ఇప్పుడు కరోనా ఆంక్షలు సడలించిన తరువాత కూడా భీమ్ యాప్ ద్వారా లావాదేవీలు 80 శాతం పెరిగినట్టు లెక్క.

కల్పించటంతోబాటు ఉపాధి కల్పిస్తుంది.

### స్వదేశీ ఉత్పత్తిలో మేలి మలుపు

పట్టుదల, కృషి ఉంటే నిర్దిష్టకాలంలో అద్భుతాలు సృష్టించి ఎదుగుదల సాధించగలమని ప్రపంచానికి భారత్ చాటిచెప్పింది. దీనికి అతిపెద్ద ఉదాహరణ వ్యక్తిగత రక్షణ పరికరాల (పిపిఇ కిట్ల) తయారీ. అంతకు ముందు ఇవి భారత్ లో తయారయ్యేవి కావు. కానీ కరోనా సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ చొరవ తీసుకోవటంతో లాక్ డౌన్ సమయంలో రెండు నెలల్లోనే భారత్ ప్రపంచంలోనే వీటి తయారీలో రెండో అతిపెద్ద తయారీదారుగా మారింది.

కచ్చితంగా ప్రపంచస్థాయిలో అత్యంత ప్రతిభావంతమైనది భారత్. రానున్న కాలంలో భారత ఆర్థికవ్యవస్థ కోవిడ్ కు ముందునాటి పరిస్థితికి చేరటంతోబాటు అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థగా మారుతుందని అన్ని దేశాలూ, అన్ని రేటింగ్స్ సంస్థలూ ఒప్పుకోక తప్పని పరిస్థితి వచ్చింది. ■

# “అభివృద్ధి సూచీల గమనం నాకు ఆర్థిక ప్రగతి పట్ల ఆశావహ దృక్పథాన్ని కలిగిస్తోంది”



“ప్రాణమంటూ ఉంటే ప్రపంచం ఉంటుంది” అనే సామెత నుంచి భారతదేశం మరింత ముందడుగు వేసి ప్రాణంతోపాటు ప్రపంచం కూడా ఉంటుంది అనే స్థితికి చేరింది. ప్రాణాలు కాపాడుకోవటంతోబాటు ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతోంది. 137 కోట్ల జనాభా ఉన్న దేశం కేవలం కోవిడ్-19 తో పోరాటానికే పరిమితం కాకుండా, ఆర్థికవ్యవస్థ మీద దాని ప్రభావాన్ని నిర్వీర్యం చేయటంలో కూడా విజయవంతమవుతోంది. తగిన ప్రణాళిక, దాన్ని మెరుగ్గా అమలు చేయటం, నిర్ణయాత్మకమైన నాయకత్వంలాంటి అంశాలు ఈ పరిస్థితిని చక్కదిద్దటం చూడవచ్చు. న్యూ ఇండియా సమాచార్ కన్సల్టింగ్ ఎడిటర్లు వినోద్ కుమార్, సంతోష్ కుమార్ మన ఆర్థిక వ్యవస్థ భవిష్యత్ మార్గంతో సహా అనేక అంశాల మీద ప్రధాన ఆర్థిక సలహాదారు డాక్టర్ కె.వి. సుబ్రమణియన్ తో సంభాషించారు. ఆ సంభాషణ ముఖ్యాంశాలు ఇవి:

**ప్రశ్న: కోవిడ్ -19 మహమ్మారిని ఎదుర్కోవటంలో భారత్ సన్నద్ధత ప్రాణాలు కాపాడటానికే కాకుండా ఆర్థిక వ్యవస్థకు ప్రేరణ ఇచ్చింది. దేశాన్ని సరికొత్త ఆశ దిశగా నడిపిస్తున్న ప్రభుత్వ ప్రణాళిక ఇంత సమర్థంగా ఎలా పని చేస్తోంది?**

**జవాబు:** మార్చిలో ఇతర దేశాల్లో కోవిడ్-19 కేసులు పెరగటం మొదలుపెట్టినప్పుడు మనం 102 ఏళ్ళనాటి స్పానిష్ ఫ్లూ మహమ్మారి తీరును అధ్యయనం చేశాం. అందులో తేలిందేమిటంటే, లాక్ డౌన్ ప్రకటించిన దేశాల్లో మరణాలు తక్కువగా ఉన్నాయని, ఆర్థిక వ్యవస్థ సులువుగా కోలుకుందని. దీర్ఘకాలిక వ్యూహం రూపొందించుకోవాలని దీన్ని బట్టే అర్థమైంది. ముందుగా ప్రజల ప్రాణాలు కాపాడటం, ఆ తరువాత జిడిపి గురించి జాగ్రత్త పడటం ప్రభుత్వ ప్రాధాన్యాలయ్యాయి. దాన్నే ప్రధాని ‘‘ప్రాణమంటూ ఉంటే ప్రపంచం ఉంటుంది’’ అన్నారు.

**ప్రశ్న: ప్రధాని లక్ష్యంగా చెబుతున్న 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ప్రాధాన్యమేంటి? దానికి ఎవరేం చేయాలి?**

**జవాబు:** ఆ పురోగతి సాధించటానికి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ప్రజలు కోవిడ్-19 కి సంబంధించిన సామాన్య నియమాలు పాటించటం చాలా ముఖ్యం. మాస్కు ధరించటం, భౌతిక దూరం పాటించటం, తరచూ చేతులు కడుక్కోవటం. ఆర్థిక ప్రభావమంతా కరోనా మహమ్మారితో సంబంధమున్నదే.

ఆయన మాటలు అనుసరిస్తూ దేశం వేగంగా కోలుకుంటున్నప్పుడు ఆయన ఇచ్చిన మరో పిలుపు ''ప్రాణమంటూ ఉంటే ప్రపంచం ఉంటుంది'' క్రమంగా మన అల్ లాక్ ప్రక్రియతోబాటు ప్రభావం చూపింది. యుకె వారి జిడిపి 20 శాతం పడిపోతే, కఠినమైన లాక్ డౌన్ నిబంధనలున్నప్పటికీ భారతదేశ జిడిపి 23.9 శాతం మేర తగ్గింది. ఇప్పుడు అన్ లాక్ దశలో అన్నీ మెరుగుపడుతున్నాయి. ఉత్పత్తి రంగం బాగా కోలుకుంటున్నది. అందుకే గ్రాఫ్ లో మనం V ఆకారం చూడగలుగుతున్నాం.

**ప్రశ్న: దేశాన్ని పురోగతి బాటలో పెట్టటానికి ప్రధాని చేపట్టిన ఆర్థిక సంస్కరణలను పరిశ్రమతోబాటు ఇతర రంగాలు కూడా మెచ్చుకున్నాయి. దీనికి కారణమేంటి?**

**జవాబు:** అంతకు ముందు సంక్షోభం కంటే కోవిడ్ అనంతర ఆర్థిక సంక్షోభం చాలా భిన్నమైనది. అది డిమాండ్ ను వ్యతిరేక దిశలో నడపటం వల్ల దీర్ఘకాల ఆర్థిక ఎదుగుదలను ప్రభావితం చేసింది. ఆలా సాగకుండా ఉండేలా ప్రభుత్వం సంస్కరణల అంతకు ముందు సంక్షోభం కంటే కోవిడ్ అనంతర ఆర్థిక సంక్షోభం చాలా భిన్నమైనది. అది డిమాండ్ ను వ్యతిరేక దిశలో నడపటం వల్ల దీర్ఘకాల ఆర్థిక ఎదుగుదలను అది ప్రభావితం చేసింది. ఆలా సాగకుండా ఉండేలా ప్రభుత్వం సంస్కరణల బాట పట్టింది. కార్మిక సంస్కరణలు, వ్యవసాయ సంస్కరణలు, ఎంఎస్ఎంఇ నిర్వచనంలో మార్పు, పిఎల్ఐ పథకం లాంటివన్నీ ప్రభావశీలమైనవి. అవి ఆర్థిక వ్యవస్థని మరింత లాంఛనపూర్వకం చేస్తాయి. ఉదాహరణకు మనం 2011-12 ఉద్యోగ సమాచారాన్ని 2017-18 తో పోల్చిచూస్తే, కాజువల్ సిబ్బందిలో 5% తగ్గుదలను, జీతం పొందేవాళ్లలో 5% పెరుగుదలను చూపుతుంది. ఆర్థిక వ్యవస్థ లాంచనబద్ధం కావటానికి ఇది ఉదాహరణ. ఈ సంస్కరణల వలన జరిగే ఇంకో మేలు ఏమిటంటే, ఉద్యోగ రంగం ఎదుగుదల మీద మరింత దృష్టి సారించటం. ఎందుకంటే వ్యవసాయం, తయారీ లాంటి రంగాలు ఆర్థిక వ్యవస్థలో చాలా ఎక్కువ ఉపాధినిస్తాయి.

**ప్రశ్న: నోట్ల రద్దు తరువాత ఆర్థిక వ్యవస్థ డిజిటల్, నగదు రహిత మాధ్యమం వైపు వేగంగా అడుగులేస్తూ బలమైన నవభారతానికి పునాదులేస్తోంది. అలాంటి సాహసోపేతమైన నిర్ణయం వెనుక ప్రభుత్వ ఆలోచన ఏంటి?**

**జవాబు:** వ్యవస్థీకృత రంగం మరింత బలపడటానికి ఆర్థిక వ్యవస్థ డిజిటైజేషన్ ఉపయోగపడుతుంది. జన్ ధన్, ఆధార్, మొబైల్ తో ఒక త్రయం ఏర్పడింది. కోవిడ్-19 సంక్షోభం కూడా అనేక కార్యకలాపాలు డిజిటైజేషన్ వైపు నడుస్తున్నట్టు రుజువు చేసింది.

**ప్రశ్న: భీమ్ యాప్ నాలుగేళ్ళు పూర్తి చేసుకుంటోంది. అది ముఖ్యంగా కరోనా కాలంలో పెద్ద ఎత్తున డిజిటల్ లావాదేవీల వైపు నడిపించింది. ముందున్న ప్రణాళిక ఏంటి?**

**జవాబు:** మన దేశంలో వివిధ ప్రభుత్వ పథకాల కింద అందించే సహాయాన్ని కేవలం ఒక క్లిక్ తో నిరుపేదల బ్యాంక్ ఖాతాలకు బదలాయించగలిగాం. ఇంట్లో కూర్చొని భౌతిక దూరం పాటిస్తూ లావాదేవీలు జరిపారు. కరోనాకాలంలో అది ఎంతో పనికొచ్చింది.

**ప్రశ్న: ఆర్థిక వ్యవస్థ అనే పదం సామాన్యులకు క్లిష్టమైన అంశం. మన వ్యవస్థ పరిమాణం, తీరుతెన్నులు మిగతా దేశాలకు ఎలా భిన్నమైనవి? ఇలాంటి క్లిష్ట పదాల అర్థం తెలియని సామాన్యులకు సులభంగా అర్థమయ్యే భాషలో చెబుతారా?**

**జవాబు:** ఈ సంవత్సరం ఆర్థిక సర్వేలో మనం తాలినామిక్స్ గురించి ప్రస్తావించాం. ద్రవ్యోల్బణాన్ని అర్థం చేసుకోవటానికి ఒక ప్లేట్ భోజనం ధరలో పెరుగుదల శాతం ద్వారా చెప్పటం దాని లక్ష్యం. అదే విధంగా ఉపాధి గురించి మాట్లాడితే ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెబుతాం. జిడిపి పెరుగుదల అయితే ప్రజల కార్యకలాపాలు, వాటి నుంచి వచ్చిన ఆదాయం లెక్కల్లో చెబుతాం. పెరిగిన, తగ్గిన శాతాలు ఈ విశ్లేషణకు ప్రాతిపదిక. సూక్ష్మ ఆర్థ శాస్త్ర వివరణకు ఈ రెండు మూడు కీలక సమాచారాలే ముఖ్యం.

**ప్రశ్న: ప్రధాని ఆత్మ నిర్భర్ భారత్ ప్రచారం ఆర్థిక వ్యవస్థ మెరుగుదలకు ఎలా ఉపయోగపడుతోంది?**

**జవాబు:** ఇవి చాలా ముఖ్యమైన అంశాలు. ముందుగా వివిధ రంగాల్లో మనం స్వయం సమృద్ధం కావాలి. పిపిఇ కిట్స్ లో మనం ప్రపంచంలోనే రెండో పెద్ద తయారీదారు అయ్యాం. పోటీ తత్వంతోనే స్వావలంబన వస్తుంది. పోటీపడలేకపోతే ఏ వ్యక్తీ, సంస్థా, దేశమూ స్వావలంబన సాధించటం కుదరదు.

పైగా, మన కంపెనీలు అందించే ఉత్పత్తులు, సేవలు చూస్తే వాటి

**ప్రశ్న: సంక్షోభంలో అవకాశం గురించి ప్రధాని ఎప్పుడూ చెబుతారు. ఆర్థిక మహాశక్తిగా ఉన్న భారత్ ను మీరెలా చూస్తారు?**

**జవాబు:** భారతదేశపు దూరదృష్టిని ఈ సంక్షోభం రుజువు చేసింది. ప్రతి త్రైమాసికాన్నీ విడివిడిగా చూసుకోం. ముందుగా ప్రాణాలు కాపాడుకోవాలి కాబట్టి ఆర్థిక కార్యకలాపాల మీద కొంత ప్రభావం పడింది. మరణాల పరంగా చూస్తే భారత్ లో లక్ష మందిలో 5గురు చనిపోతే అమెరికాలో లక్షకు 60 మంది చనిపోయారు. స్పెయిన్, ఇటలీ, యుకె లో మరణాల శాతం భారత్ కంటే 10-12 రెట్లు ఎక్కువ ఉంది. మన దూరదృష్టి మనల్ని చాలాముందుకు నడుపుతుంది. నైతిక సంపద సృష్టిలో మనం మార్గదర్శకం. పదిహేడున్నర శతాబ్దాలపాటు ఆర్థిక వ్యవస్థలో భారత్ ముందున్నది. మొత్తం ప్రపంచ జిడిపి లో మనది మూడోవంతు (33%) వాటా. మరోవైపు ఆర్థిక మహాశక్తిగా చెప్పుకునే అమెరికా వాటా 15-16 శాతం మాత్రమే.

ఉత్పత్తుల ఆదాయం అభివృద్ధి పిరమిడ్ లోని మొదటి 20-30 శాతంలో ఉంటుంది. కానీ, మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం అందించగలిగే షాంపూ ప్యాకెట్ల లాంటి ఉత్పత్తుల విషయంలో మనం 137 కోట్ల జనాభా కోసం మరింత విస్తరించాల్సి ఉంది.

**ప్రశ్న: ఐఎంఎఫ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్, మూడీ రేటింగ్స్ దేశంలో కరోనా సంక్షోభ సమయంలో ఆర్థిక వ్యవస్థ బాగా పుంజుకున్నట్టు చూపాయి. ఈ సూచికల ఆధారంగా దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి?**

**జవాబు:** దాన్ని మనం అన్ లాక్ దశలో చర్చించుకున్నాం. మనం బాగా కోలుకున్నాం. అదే ఈ రేటింగ్స్ లో ప్రతిబింబించింది. సాధారణంగా విశ్లేషకులు తాజా సమాచారాన్నే లెక్కలోకి తీసుకుంటారు తప్ప దీర్ఘకాల ఫలితాలను అంచనా వేయలేరు. కానీ ఈ రేటింగ్స్ మాత్రం కచ్చితంగా శుభవార్తే.

**ప్రశ్న: మన ఆర్థిక వ్యవస్థ వాటా 2040 నాటికి ప్రపంచ ఎదుగుదలలో మూడో వంతు ఉంటుందన్న ఐఎంఎఫ్ నివేదిక సంగతేంటి?**

**జవాబు:** మన విధానాలు, సంస్కరణలు ఎదుగుదలకు తగిన ప్రేరణ ఇస్తాయి. ఈ అంచనాకు తగినట్టు కచ్చితంగా ఎదుగుతాం.

**ప్రశ్న: కరోనా మాయం కాలేదు. సంస్కరణలు సాగుతున్నాయి. ఎదుగుదల ఇలాగే సాగుతుందా? పడిపోయే ప్రమాదముందా?**

**జవాబు:** కోలుకుంటున్నట్టు సమాచారం చూపుతోంది. అందుకే నాది అప్రమత్తతతో కూడిన ఆశావాదం. ఈ చలికాలంలో, ముఖ్యంగా ఉత్తరాదిన కరోనా పెరగవచ్చు. అందుకే ప్రజలు అప్రమత్తంగా ఉండి కేసులు పెరగకుండా చూడాలని నా విజ్ఞప్తి. వ్యక్తుల కోసమే కాదు, ఇది దేశ ప్రయోజనం కోసం ముఖ్యం.

**ప్రశ్న: మన జిడిపి ప్రతికూల స్థితి నుంచి సానుకూల స్థితికి ఎప్పుడు చేరుతుంది?**

**జవాబు:** నా అంచనా ప్రకారమైతే మూడు, లేదా నాలుగో త్రైమాసికంలో ఆ స్థాయికి మనం చేరతాం.

**ప్రశ్న: ప్రతికూల ఎదుగుదల ప్రభావంలోకి వెళ్ళకుండా ఉన్నది వ్యవసాయం మాత్రమే. వ్యవసాయ రంగంలో అవకాశాలు కల్పించటమన్నది ఎప్పుడూ చాలా కీలకాంశమే. ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల వ్యవసాయ మౌలికసదుపాయాలు కల్పిస్తానని ప్రకటించింది. అంతిమ వినియోగదారు అయిన రైతులకు ఇదెలా పనికొస్తుంది?**

**జవాబు:** భౌతిక దూరమన్నది ఈ రంగాన్ని పెద్దగా ప్రభావితం చేసే అవకాశం లేదు కాబట్టి వ్యవసాయ రంగం మీద కరోనా ప్రభావం లేదు. లాక్ డౌన్ ఉన్నప్పటికీ ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంది. ఈ రంగం వెన్నుదన్నుగా నిలబడింది. ఇటీవలి సంస్కరణలు, ముఖ్యంగా వ్యవసాయ చట్టాలు ఈ రంగానికి చాలా ముఖ్యం. ఎందుకంటే సన్నకారు రైతులు తమ ఉత్పత్తులను ఎవరికైనా అమ్ముకోవచ్చు. పైగా 40-45 శాతం మంది ప్రజలు ఈ రంగంలో పని చేస్తుంటారు. అందుకే ఉపాధి కల్పనకు చాలా ఎక్కువగా వీలున్న రంగం ఇది. సరైన మౌలిక సదుపాయాలు లేకుండా ఆశించిన ఎదుగుదల సాధించటం అసాధ్యం. లక్ష కోట్ల రూపాయల పెట్టుబడి వలన మౌలికసదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ఆ విధంగా మౌలికసదుపాయాల నిధి వ్యవసాయ రంగ ఎదుగుదలకు దోహదం చేస్తుంది. ■

# ఒకే జాతి, ఒకే ఎన్నిక: భారతదేశ ఆవశ్యకత

**భారతదేశాన్ని ఏకం చేసిన శ్రీ సర్దార్ పటేల్ సాక్షిగా, ఆయన స్మరణార్థం నిర్మించిన అత్యంత ఎత్తయిన ఆయన విగ్రహ సమక్షంలో భారతదేశ ప్రిసైడింగ్ అధికారుల 80వ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగ విలువల గొప్పదనాన్ని వివరించారు. అంతేకాదు 'ఒకే జాతి, ఒకే ఎన్నిక' ఆవశ్యకత గురించి మాట్లాడారు.**

















కొన్ని నెలల తేడాతో దేశంలో ఎక్కడో ఒక చోట ఎన్నికలు జరుగుతూనే వున్నాయి. ఆ ఎన్నికల ప్రక్రియ కారణంగా అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయి. ఈ ఏడాది నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ ఒకే జాతి, ఒకేసారి ఎన్నికల కోసం వస్తున్న డిమాండును మరోసారి ప్రస్తావించారు.

జాతీయ స్థాయి ప్రిసైడింగ్ ఆఫీసర్ల 80వ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఆయన 'ఒకే జాతి ఒకే ఎన్నిక' అనేది కేవలం చర్చనీయాంశం మాత్రమే కాదు. అది దేశ అవసరం కూడా అని అన్నారు. కొన్ని నెలల తేడాతో దేశంలో ఎక్కడో ఒక చోట ఎన్నికలు జరుగుతున్నాయి. దాంతో అభివృద్ధి పనులు దెబ్బతింటున్నాయి. కాబట్టి, ఒకే జాతి, ఒకే ఎన్నిక మీద పూర్తిస్థాయిలో చర్చ జరగడం చాలా అవసరమని అన్నారు.

అన్ని ఎన్నికలు ఒకే ఓటర్ల జాబితా వుండాలని, ప్రస్తుతం ఆయా ఎన్నికల ప్రకారం ఓటర్ల జాబితా వుంటోందని అన్నారు. మనం ఎందుకు అంత సమయం, డబ్బు వృథా చేస్తున్నాం? అని ఆయన ప్రశ్నించారు. 18 ఏళ్లకే ఓటు హక్కు వచ్చింది కాబట్టి వేరు వేరు ఓటర్ల జాబితాల అవసరం లేదు అని ప్రధాని అన్నారు.

## ప్రధాని ప్రసంగంలో విశిష్ట అంశాలు

దేశంలోని సామాన్య ప్రజలకు రాజ్యాంగంపట్ల సమగ్రమైన అవగాహన కల్పించే కృషి జరగాలి. రాజ్యాంగం పట్ల తగిన అవగాహన, చైతన్యం వున్నవారు రాజ్యాంగపరమైన రక్షణ వ్యవస్థను

# రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మల్టీమీడియా ప్రదర్శన

రాజ్యాంగ దినోత్సవ సంబరాలు చేసుకోవడానికిగాను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించింది. రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో రాజ్యాంగ ప్రవేశిక పఠన కార్యక్రమం జరిగింది. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా గుజరాత్ లో కెవాడియాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనను పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు ప్రశంసించారు. 1,600 చదరపు అడుగుల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనలో భారతదేశ ప్రజాస్వామ్య సంప్రదాయాల ప్రయాణాన్ని ఆవిష్కరించారు. వేదకాలం నుంచి లిచ్ఛవి రిపబ్లిక్ నుంచి ఆధునిక భారతదేశ నిర్మాణం వరకూ జరిగిన ప్రయాణాన్ని ఇందులో ప్రదర్శించారు.

జాతీయ ప్రిసైడింగ్ అధికారుల 80వ సమావేశం సందర్భంగా పార్లమెంట్ మ్యూజియం మరియు ఆర్కయివ్స్ వారితో కలిసి, బ్యూరో అవుట్ రీచ్ కమ్యూనికేషన్ (బిఒసి) ఈ ప్రదర్శనను ఏకతా విగ్రహ వేదిక వద్ద ఏర్పాటు చేసింది. ఇందులో రాజ్యాంగ రూపపకల్పనకు సంబంధించి మొదటి నుంచీ జరిగిన అన్ని అంశాలను ఆవిష్కరించారు. రాజ్యాంగ తయారీ సందర్భంగా తీసిన పలు ప్రత్యేక ఫిల్ములను, రాజ్యాంగ సభకు సంబంధించి అందులో సభ్యులుగా వున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయి పటేల్, శ్యామా ప్రసాద్ ముఖర్జీ మొదలైన ప్రముఖులు చేసిన ప్రసంగాలను ముంబయిలోని ఫిల్మ్స్ డివిజన్ విభాగం నుంచి సేకరించి ఇక్కడ ప్రదర్శించారు.

ఈ ప్రదర్శనలో మరో ముఖ్యమైన అంశం ఆయా రాష్ట్రాల శాసనసభలకు సంబంధించినది. ఇందులో శాసనసభలకు సంబంధించిన భవనాల నిర్మాణ గొప్పదనాన్ని, వాటి వైవిధ్యాన్ని చూడవచ్చు. ప్లాస్మా టివి ప్రదర్శనల్లోని ఒక దానిలో రాజ్యాంగ

**ఈ ప్రదర్శనలో రాజ్యాంగ రూపకల్పనకు సంబంధించి మొదటి నుంచీ జరిగిన అన్ని అంశాలను ఆవిష్కరించారు. రాజ్యాంగ తయారీ సందర్భంగా తీసిన పలు ప్రత్యేక ఫిల్ములను ప్రదర్శించారు.**

ప్రవేశికను వివిధ భాషల్లో చదువుకునేలా ఏర్పాటు చేశారు. అలాగే ప్రత్యేక డిజిటల్ పుస్తకం ద్వారా రాజ్యాంగంలోని వివిధ అంశాల ప్రధాన చిత్రాలను చూడవచ్చు. డిజిటల్ టచ్ గోడ మీద జాతీయ చిహ్నాలను ఏర్పాటు చేశారు. మరో డిజిటల్ తెర మీద రాజ్యాంగ నిర్మాణానికి సంబంధించి కాలక్రమాన్ని ఆవిష్కరించారు. మన రాజ్యాంగంపై ప్రపంచంలోని ఇతర రాజ్యాంగాల ప్రభావాలను మరో డిజిటల్ గోడ మీద ఆవిష్కరించారు.

బలోపేతం చేసుకుంటారు.

- రాజ్యాంగంలోని మూడు విభాగాలైన శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలపట్ల పూర్తి నమ్మకముందని 130 కోట్ల మంది భారతీయులు చాటుతున్నారు. ఈ నమ్మకాన్ని నిరంతరం కలిగించే కృషిని కొనసాగిస్తూనే వుండాలి.
- మీ వినియోగదారుని గురించి తెలుసుకోండి (నో యువర్ కస్టమర్ - కెవైసి) అనేది డిజిటల్ భద్రతలో ముఖ్యమైన అంశం. కెవైసి లాగానే మరో కెవైసి అంటే నో యువర్ కానిస్టిట్యూషన్ (మీ రాజ్యాంగం గురించి తెలుసుకోండి) అనేది కూడా రాజ్యాంగ రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది.
- భారతీయ పౌరులమైన మనం మనకోసం రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం. కాబట్టి, దేశంలోని సామాన్య పౌరులకు చట్టాలు బాగా తెలిసి వుండేలా మనం కృషి చేయాలి.
- శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల మధ్యన మెరుగైన సమన్వయం పెంచడం కోసం ఈ ఆరు ఏడు సంవత్సరాలుగా చర్యలు తీసుకున్నాం.
- దేశంలోని అన్ని రాష్ట్రాల శాసన సభలు తమ దగ్గర వున్న సమాచారాన్ని పంచుకునే దిశగా అడుగులు వేయడమనేది తప్పనిసరి. తద్వారా అందరికీ కలిపి ఒక కేంద్రీయ సమాచార వ్యవస్థ వుంటుంది. ఇందుకోసం (ఎలక్ట్రానిక్) విధాన్ అప్లికేషన్ అనే డిజిటల్ వేదికను ఇప్పటికే అభివృద్ధి పరచి వున్నాం.
- దేశంలో పనికిరాని వందలాది చట్టాలను గత కొన్ని సంవత్సరాల్లో తొలగించడం జరిగింది. పాత చట్టాలను ఆటోమేటిగ్గా తొలగించే వ్యవస్థను మనం తయారు చేసుకోలేమా?
- కరోనా మహమ్మారి సమయంలో పార్లమెంటులోని రెండు సభలు తమకు కేటాయించిన సమయంకంటే ఎక్కువగానే పని చేశాయి. ■

ప్రధాన మంత్రి ప్రసంగం కోసం ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయండి





# ఎంపీల నివాసం కోసం ఎనిమిది బంగ్లాల స్థానంలో 76 ఫ్లాట్ల నిర్మాణం

పార్లమెంటుకు నూతనంగా ఎంపికైన సభ్యులకు నివాస గృహాలు కేటాయించడమనేది ఎప్పటినుంచో వున్న సమస్య. కొత్తగా ఎన్నికైనవారిని చాలా కాలంపాటు హోటళ్లలో వుంచాల్సి వచ్చేది. తద్వారా ఖజానా మీద భారం పడేది. ఎంపీలు కూడా తప్పనిసరి పరిస్థితుల్లో హోటళ్లలోవుండేవారు తప్ప ఇష్టపడి కాదు. ఈ నేపథ్యంలో ఈ సమస్యను పరిష్కరించడానికిగాను 2014 తర్వాత కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది.

పార్లమెంటుకు సమీపంలో ఉన్న డాక్టర్ బి.డి. రోడ్డులో ఎనభై ఏళ్ల క్రితం నిర్మించిన 8 బంగ్లాలను తొలగించి వాటి స్థానంలో 76 అపార్ట్ మెంట్ ఫ్లాట్లను నిర్మించారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ అనేక జాగ్రత్తలు తీసుకున్నారు. సౌర విద్యుత్తును అందించే ప్లాంటులతో పాటు మురికి నీటి శుద్ధి ప్లాంటులను కూడా ఇక్కడ నెలకొల్పారు. ఈ ఫ్లాట్ల నిర్మాణానికి ఉపయోగించిన ఇటుకలను బూడిదతో తయారు చేశారు. కిటికీ నిర్మాణంలో కూడా థెర్మల్ ఇన్సులేషన్ వుండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. విద్యుత్తును ఆదా చేయడానికిగాను లెడ్ లైట్లను, వి.ఆర్.వి సిస్టమ్ ఎయిర్ కండిషనర్లను అమర్చారు. నీటిని ఆదా చేయడానికి చర్యలు తీసుకున్నారు.

ఈ ఫ్లాట్ల నిర్మాణం కోసం కేటాయించిన నిధుల్లో 14 శాతం ఆదా చేయడమే కాకుండా కోవిడ్ వున్నప్పటికీ జాప్యం జరగకుండా నిర్మాణం పూర్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ వీటిని ఏడాది నవంబర్ 23న ప్రారంభించారు.

### ప్రధాని ప్రసంగంలోని ప్రధాన అంశాలు

- దశాబ్దాల తరబడి వున్న సమస్యలను పక్కన పెట్టడం ద్వారా కాకుండా, వాటికి పరిష్కారాలను కనుగొనడం ద్వారా వాటిని తీర్చాలి.
- చాలా ఏళ్లుగా ఢిల్లీలోని పలు ప్రాజెక్టులు అసంపూర్తిగా వుండేవి. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత పలు భవన నిర్మాణాలను ప్రారంభించి అనుకున్న సమయానికి అందజేయగలిగాం. శ్రీ అంబేద్కర్ జాతీయ స్మారక నిర్మాణం, డాక్టర్ అంబేద్కర్ జాతీయ కేంద్రం, కేంద్ర సమాచార కమిషన్ నూతన భవనం, దేశం కోసం ప్రాణాలు అర్పించినవారి స్మారకార్థం ఇండియా గేటు వద్ద యుద్ధ స్మారక నిర్మాణం నిర్మించాం.
- కరోనా మహమ్మారి కారణంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని పార్లమెంటు సమావేశాలు నిర్వహించుకున్నాం. కేంద్ర ప్రభుత్వ పాలనలో నూతన దృక్పథాన్ని, వినూత్న ఆలోచనల్ని చూడవచ్చు.
- నూతన దశాబ్దంలో దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికిగాను రాబోయే లోక్ సభ కూడా ప్రధానమైన పాత్రను పోషిస్తుందని నాకు నమ్మకంగా వుంది.
- మనం తీసుకునే వాస్తవ నిర్ణయాలు, మనలోని చిత్తశుద్ధి కారణంగా మనకు కర్మలు ప్రాప్తిస్తాయని పెద్దలు అంటారు. ఈ రోజున మనకు కావలసిన వనరులున్నాయి. దృఢమైన సంకల్పం వుంది. ■

ప్రధాన మంత్రి ప్రసంగం కోసం ఈ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయండి

# రాష్ట్రపతి రచనలు: అద్వైత అవగాహన

**రాష్ట్రపతి రచించిన పుస్తకాలు నూతన భారతదేశం గురించి ఆయన ఆలోచనల్ని చాటుతున్నాయి. భారతదేశ చారిత్రాత్మక, సాంస్కృతిక విలువల వ్యవస్థను ప్రతిఫలిస్తున్నాయి. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, సమాచార ప్రసార శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ చేతుల మీదుగా ఈ పుస్తకాలు విడుదలయ్యాయి. ఈ సందర్భంగా వారు ఈ పుస్తకాల విశిష్టతను వివరించారు.**




భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ గొప్ప విద్యాసంపన్నులు. ఆయన పలు సందర్భాలలో చేసిన ప్రసంగాలను పుస్తకాలుగా సంకలనం చేశారు. ఇవి ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతున్నాయి. ఈ పుస్తకాల్లోని ప్రతీ వాక్యం రాష్ట్రపతి వ్యక్తిత్వాన్ని ప్రతిఫలింపజేస్తుందని కేంద్ర రక్షణ శాఖా మంత్రి రాజ్ నాధ్ సింగ్ అన్నారు.

రామ్ నాథ్ కోవింద్ రాష్ట్రపతిగా మూడవ సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర సమాచార ప్రసార శాఖామంత్రి ప్రకాష్ జవదేకర్ ఈ సంవత్సరం నవంబర్ 19న

### పుస్తకాల గురించి

రిపబ్లికన్ ఎథిక్స్ వాల్యూమ్ -3, రాష్ట్రపతి చేసిన ప్రసంగాలలో 57 ప్రసంగాలను ఎంచి కూర్చిన పుస్తకం. న్యాయవ్యవస్థలో ఆదర్శాలు, సమానత్వం, సోదరభావం, అహింస, సార్వత్రిక సోదరభావం, అభివృద్ధి, సమాజానికి హాని కలిగించే విషయాలపట్ల జాగరూకత కలిగి వుండడం ఆయన ప్రసంగాల్లో ప్రధాన అంశాలుగా ఉంటాయి. 21వ శతాబ్దంలో భారత్‌ను మరింత శక్తివంతమైన దేశంగా మార్చేందుకు ప్రజలను సమాయాత్తం చేసి సురక్షిత ఉజ్వల భవిష్యత్ సాధనకు కావలసిన అంశాల ప్రస్తావనే ఈ పుస్తకాల ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తుంది. రాష్ట్రపతి ప్రసంగాల్లో ఆయన సిద్ధాంతాలు, విలువలు ప్రపంచ దృష్టిని ఆకర్షించేవిధంగా ఉన్నాయి.

రాష్ట్రపతి రాసిన రెండు పుస్తకాలను ఆవిష్కరించారు.

ది రిపబ్లికన్ ఎథిక్ వాల్యూమ్ –3, లోకతంత్రకే స్వర్ అనే ఈ రెండు పుస్తకాలు కోవిడ్-19 తో దేశం ఎదుర్కొంటున్న పోరాటం మీద రాష్ట్రపతి పలు సందర్భాలలో చేసిన ప్రసంగాల నుంచి ఎన్నిక చేసి పుస్తక రూపాన్ని ఇచ్చారు.

రాష్ట్రపతి ప్రసంగాలు భారతదేశ సమకాలీన పరిస్థితులను క్షుణ్ణంగా అర్థం చేసుకోవడానికి తోడ్పడతాయని, దానికి అనుగుణంగా చర్యలు చేపట్టేందుకు ఈ పుస్తకాలు ఉపయోగపడతాయని రాష్ట్రపతితో జరిగిన భేటీ తన మనసుపై

> **రాష్ట్రపతి విశాలమైన మనసు గల వ్యక్తి. ఆయన మాటలూ, చేతలూ ఒకటే. రాజకీయరంగంలో చాలా మంది అనేది ఒకటి, చేసేది ఒకటి. వారి మాటలకూ, చేతలకూ పొంతన ఉండదు.**
>
> **రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్**

చెరగని ముద్ర వేసిందని రక్షణ మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

రాష్ట్రపతితో కలిసి పని చేసిన అనుభవాన్ని పంచుకుంటూ ''ఆయన గొప్ప మనసున్న మనిషి అని, ఆయన ఏదైతే మాటల్లో చెబుతారో అదే చేతల్లో చేసి చూపిస్తారని, అదే ఆయన విశ్వసనీయతకు నిదర్శనం'' అని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాజకీయాల్లో చాలా మంది చెప్పేది ఒకటైతే చేసేది మరొకటని, మాట్లాడే మాటలకు, చేసే పనులకు ఏమాత్రం పొంతన ఉండదని అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగంలో ఆయన మాట్లాడే ప్రతీ మాటా ఆయన మనసు లోతుల్లోంచి వస్తుంది. ఈ పుస్తకంలో ఉన్న ప్రతీ మాటా ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తూ ఆయన విలువలను తెలియజేస్తాయని రక్షణ మంత్రి కొనియాడారు. ఈ పుస్తకంలో రాష్ట్రపతి గౌతమబుద్ధుడు, కబీర్‌దాస్, మహాత్మగాంధీ, బి.ఆర్. అంబేద్కర్, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మొదలైన ప్రముఖుల భోదనల ప్రాధాన్యత, అవశకృత గురించి ప్రస్తావించారు.

భారత రక్షణ వ్యవస్థ, సైనిక సిబ్బంది విషయంలో రాష్ట్రపతి కీలకపాత్ర పోషిస్తారని, సియాచెన్ లాంటి ప్రదేశాలను సందర్శించి సైనిక ఆర్మీ ఛీఫ్‌లను కలుసుకోవాలనుకోవడం సైనికులపై ఆయనకు ఉన్న వాత్సల్యాన్నీ, గౌరవాన్నీ తెలియజేస్తుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రాష్ట్రపతి వివిధ అంశాలపై చేసిన ప్రసంగాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని ముఖ్యంగా కోవిడ్ పైన చేసిన ప్రసంగాలు, ఇతర దేశాలతో పోల్చితే భారత దేశం సాధించిన మెరుగైన ఫలితాలపై ప్రసంగాలు ఉత్తేజాన్ని కలిగించే విధంగా ఉన్నాయని సమాచార ప్రసార శాఖా మంత్రి అన్నారు. ■

## రాష్ట్రపతి వ్యక్తిత్వం గురించి రక్షణ మంత్రి

### సున్నిత మనస్కుడు

సైకిల్ రేసులో పాల్గొనాలని ఎంతో ప్రయత్నించిన ఒక నిస్సహాయ పేద విద్యార్థి గురించిన తెలుసుకున్న రాష్ట్రపతి అతనికి సొంత సైకిల్ లేకపోవడంతో ఆ విద్యార్థిని రాష్ట్రపతి భవన్‌కి పిలిచి స్పోర్ట్స్ సైకిల్ బహుమతిగా ఇచ్చారు. ఇది ఆయన సున్నిత మనస్తత్వానికి నిదర్శనం.

### పేదవారి పట్ల నిబద్ధత

రాష్ట్రపతి గతంలో ప్రఖ్యాత న్యాయవాది. ఒకసారి ఒక పేద వ్యక్తి కోర్టు కేసు ఎదుర్కోవలసి వచ్చింది. కానీ, అతనికి లాయర్‌కి ఫీజు చెల్లించగల స్థోమత లేదని తెలుసుకుని అతని కేసుని ఉచితంగా వాదించారు. ప్రజలకు న్యాయపరమైన సహాయం చేయడం తన విధిగా భావిస్తారు. ఆయన ఎప్పుడూ ఎక్కువగా న్యాయవ్యవస్థలో సంస్కరణల గురించి మాట్లాడుతూ ఉంటారు. సుప్రీం కోర్టు, ఇతర హైకోర్టు తీర్పుల ప్రతులను హిందీ, ఇతర ప్రాంతీయ భాషల్లో పొందుపరచడం అనేది రాష్ట్రపతి సంస్కరణల ఫలితమనే చెప్పాలి.

### ఉపాధ్యాయులను ఎంతగానో గౌరవిస్తారు

రాష్ట్రపతి గతంలో తను చదువుకున్న పాఠశాలలో ఒక ప్రోగ్రాంకి హాజరయ్యారు. ఆ కార్యక్రమం ముగిసిన తర్వాత దేశ ప్రథమ పౌరుడు తన టీచర్ కాళ్ళకు వంగి నమస్కారం చేశారు. ఎంత ఎత్తుకు ఎదిగినా చదువు నేర్పిన టీచర్లను గౌరవించాలని ఆయన ఆచరణ ద్వారా తెలియజేశారు.

# నూతన భవిష్యత్తు ఆవిష్కరణ దిశగా...

**బ్యాంకుల రంగంలో విలీనం, ఇన్ ఫ్రా బాండ్ల ద్వారా నిధుల అందజేత, ఆర్థిక విద్యారంగంలో ఎంఒయులు మొదలైన వాటి ద్వారా బంగారు భవిష్యత్తు ఆవిష్కరణ దిశగా అడుగులు.**

**నిర్ణయం: 20 లక్షల మంది అకౌంటుదారులకు మేలు జరిగేలా లక్ష్మి విలాస్ బ్యాంక్, డిబిఎస్ బ్యాంకుల విలీన పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం.**




**ప్రయోజనాలు:**

- ఈ విలీనం కారణంగా 20 లక్షల మంది డిపాజిట్టుదారులకు మేలు జరుగుతుంది. బ్యాంకుకు స్థిరత్వం లభిస్తుంది. ఎల్.వి.బి అనేది 30 రోజులపాటు మారటోరియం కింద వుంది.
- గడువు తేదీలోగా ఎల్.వి.బి అనేది డిబిఐఎల్ లో విలీనం అవుతుంది. దీని తర్వాత విత్ డ్రా నిబంధనలు వుండవు.
- 4 వేల మంది ఉద్యోగులకు నియమ నిబంధనల ప్రకారం భద్రత లభిస్తుంది. వారి ఉద్యోగాలకు ఎలాంటి ప్రమాదం లేదు.

**నిర్ణయం:** బ్రిక్స్ దేశాల మధ్యన వ్యాయామ విద్య మరియు క్రీడల రంగానికి సంబంధించి సహకారం కోసం అవగాహన ఒప్పందం. ఒప్పంద పత్రానికి కేబినెట్ ఆమోదం.



**ప్రయోజనాలు:**

- క్రీడల శాస్త్రం, క్రీడా వైద్యం, శిక్షణా నైపుణ్యాలు మొదలైన రంగాలకు సంబంధించి ఐదు బ్రిక్స్ దేశాల్లో విజ్ఞానాన్ని అనుభవాలను విస్తరించడానికిగాను ఈ సహకారం ఉపయోగపడుతుంది. దీని కారణంగా ఈ దేశాలకు చెందిన క్రీడాకారులు పలు అంతర్జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చూపుతారు.
- ఈ సహకారం కారణంగా కులం, వర్గం, ప్రాంతం, మతంతో సంబంధం లేకుండా లింగవివక్షకు తావు లేకుండా ఈ ఐదు దేశాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులందరికీ లబ్ధి చేకూరుతుంది.

**నిర్ణయం:** అసీమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్, ఎన్.ఐ.ఐ.ఎఫ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ లిమిటెడ్ కలిసిన ఎన్.ఐ.ఐ.ఎఫ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెట్ ఫైనాన్సింగ్ ప్లాట్ ఫామ్ నిర్వహణకోసం 6 వేల కోట్ల మూలధన పెట్టుబడి ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం.

**ప్రయోజనాలు:**

- రానున్న ఐదు సంవత్సరాల్లో మౌలిక సదుపాయాల రంగానికి లక్ష కోట్ల రూపాయలు అప్పురూపేణా ఇస్తారు.
- ఈ నిర్ణయం కారణంగా మౌలిక సదుపాయాల రంగంలో బ్యాంకుల పాత్ర పెరుగుతుంది. నూతన పర్యావరణ హిత ప్రాజెక్టులకు ప్రోత్సాహం లభిస్తుంది.
- ఈ డెట్ ప్లాట్‌ఫామ్ అనేది బాండ్ మార్కెట్ నుంచి నిధులను సేకరిస్తుంది. నమ్మకమైన మధ్యవర్తిగా పని చేస్తుంది.

**నిర్ణయం:** ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసిఎఐ), నెదర్లాండ్స్ కు చెందిన వెరెనిగింగ్ వ్యాన్ రిజిస్టర్ కంట్రోలర్స్ (వి.ఆర్.సి) మధ్యన అవగాహన ఒప్పంద పత్రానికి ఆమోదం.

**ప్రయోజనాలు:**

- ఈ నిర్ణయం కారణంగా నెదర్లాండ్స్, ఇండియా దేశాలకు మధ్యన అకౌంటింగ్, ఫైనాన్స్, ఆడిట్ లకు సంబంధించిన విజ్ఞానం బలోపేతమవుతుంది.
- భారతీయ ఛార్టెర్డ్ అకౌంటెంట్ల కు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుంది.
- ఈ నిర్ణయం వల్ల ఐసిఎఐ సభ్యులకు లబ్ధి చేకూరుతుంది. ఐసిఎఐ సభ్యుల అవకాశాలకు సంబంధించి అదనపు బలం చేకూరుతుంది.

# సానుకూల దృక్పథంతో సంక్షోభం నుంచి అవకాశాలు

**బ్యాటరీ మాస్కు తయారు చేసిన ఐఐటి ఖరగ్ పూర్ పూర్వ విద్యార్థి. శిక్షణ సమయంలో క్రీడాకారులకు ఉపయోగపడుతున్న బ్యాటరీ మాస్కు. శానిటరీ నాప్ కిన్లను పంపిణీ చేస్తూ తన దాన గుణాన్ని చాటుతున్న జమ్ము, కశ్మీర్ నివాసి**

## కరోనా వైరస్, కాలుష్యాన్నించి కాపాడుతున్న బ్యాటరీ మాస్క్



ఏదైనా సమస్య వచ్చినప్పుడు దాని వెనకే ప్రజల్ని రక్షించడానికి తగిన ప్రయత్నాలు కూడా ముమ్మరంగానే జరుగుతూ ఉంటాయి. తాజాగా ఖరగ్‌పూర్ ఐఐటి పూర్వ విద్యార్థి, కోల్ కతా ఐఐఎమ్ కి చెందిన పియూష్ అగర్వాల్ బ్యాటరీతో నడిచే మాస్క్ తయారు చేశాడు. ఈ మాస్క్ కరోనా వైరస్ నుంచి రక్షణ కలిగించడమే కాకుండా కాలుష్యం బారి నుండి కూడా మనల్ని కాపాడుతుంది. దీన్ని ధరించే వ్యక్తికి తగినంత ఆక్సీజన్ అందేలా ఈ మాస్క్ లో బ్యాటరీతో నడిచే రెండు ఫ్యాన్లు అమర్చారు. ఇది ఈ మాస్క్ ప్రత్యేకత. ఈ బ్యాటరీ సుమారు ఎనిమిది గంటల వరకు పని చేస్తుంది. వీటిని ప్రభుత్వ ఆధ్వర్యంలో కవచ్ మాస్క్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేశారు. ఈ మాస్క్ ధర 3,000 రూపాయలు. దీనిలో రెండు ఫ్యాన్లు ఉంటాయి. ఒక ఫ్యాన్ ఆక్సీజన్ని సరఫరా చేస్తే మరొకటి కార్బన్ డయాక్సైడ్ ని, తేమని బయటికి పంపివేయడానికి ఉపయోగపడతాయని పియూష్ చెబుతున్నాడు. అంటే దీన్ని ఉపయోగించే వారికి నిరంతరం స్వచ్ఛమైన గాలి అందుతూ ఉంటుందన్నమాట. దీనికి బ్రాండ్ మోక్షా అని పేరు పెట్టారు. ఈ మాస్క్ ప్రత్యేకంగా ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ఇతరుల కోసం తయారు చేశారు. వీటి వల్ల కార్మికులకు ఉపాధి లభించడంతోపాటు వారు కొత్త టెక్నిక్స్ నేర్చుకునే అవకాశం కలుగుతుంది. వచ్చే సంవత్సరం జరగనున్న ఒలంపిక్స్ లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న క్రీడాకారులు ఈ మాస్క్ లు ఉపయోగించేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇవి వారిని కరోనా వైరస్ నుంచి రక్షించడమే కాకుండా వారి శిక్షణా సన్నాహాలకు మంచి వాతావరణం కల్పిస్తున్నాయి.

## శానిటరీ నాప్ కిన్ల పంపిణీకి ప్రశంసలు



సమాజానికి ఏదైనా చేయాలనే అభిరుచి కొత్త ఆలోచనలకు దారితీస్తుంది. జమ్ము,కాశ్మీర్ లోని శ్రీనగర్‌కు చెందిన ఇర్ఫానా అనే మహిళ శ్రీనగర్‌లో ఉచిత శానిటరీ నాప్‌కీన్స్ పంపిణీ చేస్తూ సమాజానికి తన వంతు చేయూతనందిస్తోంది. ఆడవారి నెలసరి (రుతుక్రమం) పరిశుభ్రత ప్రచారంలో భాగంగా ఆమె ఈ నాప్‌కీన్లను పంపిణీ చేయాలని భావించింది. ఆమె ఇవా సేఫ్టీ డోర్ శానిటరీ నాప్‌కీన్ కిట్ పేరిట మహిళలు, యువతుల కోసం శ్రీనగర్‌లోని పబ్లిక్ వాష్‌రూంలలో, కాశ్మీర్‌లోయ పరిసర గ్రామాల్లో వాటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆమె సేవాభావంతో ఈ పని చేస్తూ పలువురి ప్రసంశలను అందుకుంటున్నారు. కోవిడ్-19 లాక్ డౌన్ సమయంలో కూడా ఆమె శ్రీనగర్‌లో అవసరమైన వారికి శానిటరీ పరికరాలను అందించింది. ఇప్పటి వరకు శ్రీనగర్‌లోని 15 వాష్‌రూముల్లో ఆమె శానిటరీ కిట్లను పంపిణీ చేసింది. ఆమె తండ్రి మరణం ఆమెను సమాజానికి ఉపయోగపడే ఏదో ఒక అర్థవంతమైన పనికి పురికొల్పేలా చేసింది. దాంతో ఆమె ఈ శానిటరీ కిట్లను తండ్రి జ్ఞాపకార్థం పంపిణీ చేస్తోంది. ఈ కిట్‌లో శానిటరీ నాప్‌కిన్స్, యాంటీస్పాస్మోడిక్స్, హ్యాండ్‌వాష్‌లు ఉంటాయి. ఇందులో లో దుస్తులు, పసి పిల్లల డైపర్లు, శానిటైజర్లు కూడా ఉన్నాయి. ■

RNI No. :
DELTEL/2020/78829
December: 16-31, 2020

# న్యూ ఇండియా సమాచార్
పక్షపత్రిక

RNI Registered No. DELTEL/2020/78829, Delhi Postal License No DL (S)-1/3546/2020-22, WPP NO U (S)-94/2020-22, posting at BPC, Meghdoot Bhawan, New Delhi-110001 On 13-17 advance Fortnightly, (Publishing Date December 5, 2020, Pages-40)



బాధలు వస్తే రావచ్చుగాక, ప్రళయ మేఘాలు గర్జించుగాక,
పాదాల క్రింద నిప్పులు చెలరేగుగాక, తలపై జ్వాలలు
వర్షించుగాక, చిరునవ్వులు చిందిస్తూ, దేహం దగ్ధమౌతున్నా
అడుగులో అడుగేస్తూ ముందుకు మునుముందుకు సాగాలి.

(అటల్ బిహారీ వాజపేయి)

Telugu Issue 12

**Editor:**
**Kuldeep Singh Dhatwalia,**
Principal Director General,
PIB, New Delhi

**Published & Printed by: Satyendra Prakash,** Director General, BOC on behalf of Bureau of Outreach and Communication

**Published from Bureau of Outreach and Communication, 2nd Floor, Soochna Bhawan, New Delhi - 110003**

**Printed at** Infinity Advertising services Pvt. Ltd. FBD-One Corporate Park, 10th Floor, New Delhi-Faridabad border, NH-1, Faridabad-121003 (Haryana)